18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 23 నవంబరు 2024 | పేజీలు 8

## మంత్రి అచ్చెన్నాయుడును కలసిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును అమరావతిలోని ఛాంబర్‌లో దర్శి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా దర్శిలో కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణానికి సంబంధించి మంత్రిని కోరగా త్వరలో మంజూరు చేస్తానని తెలియజేశారని డాక్టర్ లక్ష్మి తెలియజేశారు.

# 7న సీఎం చంద్రబాబు పర్యటన ఖరారు

### బాపట్లలో 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్'కు హాజరు

### హెలిప్యాడ్ కోసం స్థల పరిశీలన చేసిన కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారయ్యిందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. డిసెంబర్ ఏడో తేదీన ముఖ్యమంత్రి తొలిసారిగా బాపట్ల జిల్లాకు రానున్నట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్'లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో బాపట్ల పట్టణంలోని మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని కలెక్టర్ వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కలిసి శుక్రవారం పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ కోసం పోలీస్ కవాతు మైదానం, ఆచార్య ఎన్‌జిరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానాలను పరిశీలించారు. తదుపరి పాఠశాలకు చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశ ప్రాంతాలను





పరిశీలించారు. ఏ రంగంలోనైనా ఉన్నతంగా ఎదిగిన పూర్వ విద్యార్థులను తప్పనిసరిగా పిలిపించి విద్యార్థులతో మాట్లాడించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించాలని కలెక్టర్ చెప్పారు. పండుగ వాతావరణంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. ముందస్తుగా విద్యార్థుల ప్రోగ్రెస్‌పై చర్చ జరపాలన్నారు. తదుపరి విద్యార్థులతో రంగవల్లి కార్యక్రమం, టగ్ ఆఫ్ వార్ నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం 'శుభ దిన భోజనం' నిర్వహణ మెనూ పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయడానికి అందరూ సమన్వయంతో సహకరించాలన్నారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఆర్డిఓ పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.











ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరానికి మూడు ఆర్థిక సమితులకు శుక్రవారం జరిగిన ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ కమిటీల్లో ప్రభుత్వ పద్దుల కమిటీ సభ్యులుగా ముత్తుముల అశోక్‌రెడ్డి, అంచనాల కమిటీ సభ్యులుగా ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డిలు ఎన్నికయ్యారు.

# వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వెట్టిచాకిరి నుండి విడిపించడంతో పాటు బాధితులకు అవసరమైన పునరావాసము, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంపైనా సమానదృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం ఆమె అధ్యక్షతన జిల్లా స్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం ప్రకాశం భవనంలో జరిగింది. 2014 తరువాత నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రకాశం జిల్లాలోనే ఈ కమిటీ నియామకం జరిగింది. తొలిసారి జరిగిన ఈ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహరహిత, బాల కార్మిక రహిత ప్రకాశం జిల్లా ఆవిష్కరణ కోసం 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించామన్నారు. బాల కార్మికులు లేకుండా చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా బాండెడ్ లేబర్‌పైనా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.



**బాల్య వివాహరహిత, బాల కార్మిక రహిత ప్రకాశమే లక్ష్యంగా 'బంగారు బాల్యం'**

**జిల్లా స్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**

వెట్టిచాకిరీ నిర్మూలనా చట్టం - 1976లోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీ దేవి, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్.డి.ఓ. లక్ష్మీప్రసన్న, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, డి.ఈ.ఓ కిరణ్ కుమార్, డి.ఎస్.ఓ. పద్మశ్రీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, ఇన్చార్జి డి.ఎం. హెచ్.ఓ పద్మజ, డి.ఆర్.డి.ఏ. పి.డి వసుంధర, డి.సి.పి.ఓ దినేష్ కుమార్, సి.డబ్ల్యు.సి. సభ్యురాలు నీలిమ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్.సునీల్ కుమార్ (సార్డ్), ప్రియాంక, శ్యామ్ (ఇంటర్నేషనల్ జెస్టిస్ మిషన్), ఇతర అధికారులు పాల్గొన్నారు.





# అంధులు ఎందులోనూ తక్కువ కాదు

### అంధ విద్యార్థుల కోసం 'ఎంఎంఆర్ ఫౌండేషన్' వినూత్న సేవా ప్రయత్నం

### డిఎస్సీ, టెట్, కాంపిటేటీవ్ పరీక్షల సిలబస్ రికార్డింగ్

### సిడీని ఆవిష్కరించిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎంఎంఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అంధ విద్యార్థుల కోసం ఎంఎంఆర్ షౌండేషన్ ఆధ్వర్యంలో డిఎస్సీ, టెట్, కాంపిటేటీవ్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను రికార్డింగ్ చేయించారు. ఫౌండేషన్ ఛైర్మన్ మక్కెన థామస్ నేతృత్వంలో జరిగిన ఈ ఆడియో రికార్డింగ్ సీడిని శుక్రవారం టిడిపి కార్యాలయం ఆవరణలో నూకసాని బాలాజీ ఆవిష్కరించారు. ల్యాప్ టాప్‌లో ఆడియో రికార్డింగ్‌ను ఆన్ చేసి విన్నారు. ఏపి, తెలంగాణ నుండి వచ్చిన విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూకసాని మీడియాతో మాట్లాడుతూ అంధులు ఎందులోనూ తక్కువ కాదన్నారు. సామాన్య మనిషి కన్నా ఎక్కువ మేథా శక్తి ఉంటుందని కొనియాడారు. అలాంటి వారి భవిష్యత్తుకు సంబంధించిన కాంపిటేటీవ్ పరీక్షల సిలబస్‌ను వారికి అనుకూల రీతిలో అందించడాన్ని ఎంఎంఆర్ ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ అవకాశాన్ని అంధ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు. భవిష్యత్‌లో కూడా ఫౌండేషన్ ఛైర్మన్ మక్కెన థామస్ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మక్కెన థామస్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యం. అలాంటి విద్యను అందరికి సమాన రీతిలో అందాలని ఆకాంక్షతో తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అంధ విద్యార్థుల కాంపిటేటీవ్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను ఆడియో రికార్డింగ్ చేయించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, పేస్ లెక్చరర్ కె. రాజ్ కిరణ్, సురేష్, తెలుగు రాష్ట్రాల అంధ విద్యార్థులు ఉన్నారు.

## మాల ధరించిన స్వాముల సేవే ఆనందం

8లో...

## మూడు నెలల పెన్షన్ ఒకేసారి తీసుకోవచ్చు: ఎంపీడీవో



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రజలకు అనుగుణంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులు చేసిందని ఎంపీడీవో షేక్ మహమ్మద్ సుభాని అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త చెప్పిందని ఆయన తెలిపారు. మొదటి నెల పెన్షనర్లు పెన్షన్ తీసుకోకపోతే, రెండు నెల లు కలిపి రెండో నెల లో ఇచ్చే విధంగా, రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో మూడు నెలలు పెన్షనర్లకు పెన్షన్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశా లు ఇచ్చిందని ఆయన తెలిపారు. కావున పెన్షన్ దారులు ఒక నెల తీసుకోకపోతే ఇబ్బంది పడాల్సిన అవసరమే లేద ని మరో నెలలో పెన్షన్ పొందవచ్చునని ఆయన తెలిపారు.

## చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేసిన పంచాయితీ కార్మికులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామంలో నెలకొన్న చెత్తగుట్టలను తొలగించి ఆప్రాంతమంతా శుభ్రంచేసిన పంచాయతీ కార్మికులు. మండలకేంద్రమైన నిజాంపట్నం పంచాయితీ పరిధిలో బోట్లునిలుపుదల చేసే రేవు అంచున ఉన్నా గతకొన్ని నెలలనుండి నెలకొన్న చెత్తాచెదారం గుట్టలు గుట్టలుగా పేరుకుపోవడంతో ఆప్రాంతమంత దుర్వాసన వచ్చి ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో విషయం తెలుసుకున్న పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు శుక్రవారం కార్యాలయ సిబ్బంది మరియు కార్మికులతో వెళ్లి పేరుకుపోయిన తడిపొడిచెత్తను క్రేన్ సహాయంతో తొలగించి ఆ ప్రాంతమంతా శుభ్రంచేశారు. ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తంచేశారు.

## నాటు సారా కాసినా, అమ్మినా కేసులు తప్పవు: ఎక్సైజ్ సీఐ



నిజాంపట్నం, మేజన్ న్యూస్: ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ జిల్లా అధికారుల ఆదేశాలమేరకు నగరం ఎక్సైజ్ స్టేషన్ సీఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ సిబ్బందితో శుక్రవారం మండలములోని దాడులు నిర్వహించగా వచ్చిన సమాచారం మేరకు దిండి పంచాయితీ జంపనివారిపాలెం ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల మడ అడవులలో దాడులు నిర్వహించగా ఆ ప్రాంతంలో నాటు సారా తయారీ కోసం దాసిఉంచిన 200 లీటర్ల బెల్లపుఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు మరియు నాటు సారా కాసే బట్టీను కూడా ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడులలో కానిస్టేబుల్ కె. వెంకటరమణ, కె. శ్రీనివాసరావు, కె. మధుసూదనరావు, డ్రైవర్ పి .భాస్కరరావు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా నగర్ గ్రామములో ఒక నిరుపేద మహిళకు 10 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం అంద జేస్తున్నమని అలాగే అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రియాజ్ బేగ్, షేక్ జిలాని, షేక్ అబీద్, షేక్ నాగూర్ పాల్గొన్నారు.

# ఔషధ మొక్కలతో అందరికీ ఆరోగ్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఔషధ మొక్కలతో అందరి ఆరోగ్యం మెరుగుపడుతుందని మండల విద్యాశాఖ అధికారి-2 సుధాకర్ రావు అన్నారు. ఐ ఈ ఈ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆయుష్ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారి ఆర్థిక సౌజన్యముతో స్థానిక ప్రభుత్వ బాలికల మరియు బాలుల జడ్పీ హైస్కూల్లో ఔషధ మొక్కల ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ , బి. సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఔషధ మొక్కల ఉపయో గాలపై అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఔషధ మొక్కల ఉపయోగాలు తెలుసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని నిర్దేశించారు. ఈ కార్యక్ర మంలో కేరళ, లక్నో, హైదరాబాద్ సిమ్ యాప్ ఔషధ మొక్కల పరిశోధన కేంద్రం నుండి తెప్పించినటువంటి ప్రత్యేక ఔషధ గుణాలు కలిగినటువంటి మొక్కలను స్కూల్ విద్యార్థుల చేత నాటించారు. ఈ కార్యక్రమంలో ఐఈఈ ఆర్డి సేవా సంస్థ అధ్యక్షులు బి.కిరణ్ చంద్ మాట్లాడుతూ మన పూర్వీకులు వైద్య విధానములో ఔషధం మొక్కలు కీలక పాత్రను పోషించాయని, నేటి సమాజంలో ఔషధ మొక్కల పై ప్రజలకు అవగాహన లేకపోవడం వలన అనారోగ్య పాలవుతున్నారని తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూళ్లల్లో వేప, తులసి, అలోవీర, అశ్వగంధ, బ్రహ్మి, ఉసిరి, తమలపాకు, ఎర్రచందనం, ఇన్సూరెన్స్ ప్లాంట్, రణపాల, నల్ల పసుపు, పుదీనా, సన్న ఔషధ మొక్కలను నాటారు.

## ములాయంసింగ్ యాదవ్ సేవలు మరువలేనివి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆధునిక భారత దేశ చరిత్రలో అభిమానులకు నేతాజీగా పద్మ విభూషణ్ ములాయం సింగ్ యాదవ్ 85వ జయంతి సందర్భంగా శుక్రవారం నాడు దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి ములాయం సింగ్ యాదవ్ విగ్రహం గా చెప్పబడే బాపట్ల జిల్లాలోని చీరాల పట్టణంలో ములాయం సింగ్ యాదవ్ విగ్రహానికి సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాస రావు సమన్వయంతో సమాజవాది పార్టీ నాయకులు పూలమాలలు అలంకరించి వచ్చిన ఆహుతులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ములయాం సింగ్ యాదవ్ అభిమానులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పాలేటి రామారావు, చీరాల మండల మాజీ అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు, సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు యాదవ్ మూలా యం సింగ్ యాదవ్ విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. సమాజ వాది పార్టీ నాయకులు ములాయం సింగ్ అభిమానులు లంబు సాంబయ్య యాదవ్, కాండ్రు శరత్ కుమార్, ఎల్లావుల సోహిత్ యాదవ్, కొమ్మన బోయిన ఫణీంద్ర కుమార్, గవిని నారాయణ, గవిని మణి కుమార్ కటకం శ్రీనివాసరావు ములాయం సింగ్ యాదవ్, విగ్రహ నిర్వహణ బాధ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పోటీలు, విజేతలకు పత్రాలు అందజేత



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్ల జిల్లా స్థాయిలో వివిధ అంశాలలో పాఠశాల విద్యార్థులకు పోటీలు బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు 25.11. 2024 న జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోటీలలో పాల్గొంటారని తెలిపారు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్. వ్యాసరచనలో జిల్లా పరిషత్ హై స్కూల్ కొల్లూరు చెందిన యస్. సాయి నాగ సూర్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాపట్ల కు చెందిన షేక్ జాహురా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వకృత్వ పోటీలందు జిల్లా పరిషత్ హై స్కూల్ కొల్లూరు కు చెందిన తేజస్వంత్, భట్టిప్రోలు మండలం సూరేపల్లి కి చెందిన ఎస్ నవ్య ప్రథములుగా నిలిచారు. చర్చ కార్యక్రమం నందు ఏపీ మోడల్ స్కూల్ చీరాల కు చెందిన ఏ రోహిత్ బాబు, ఏ అభిషేక్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అద్దంకి చెందిన ఎం సాయి సమీరాలు, పి.లక్ష్మీదేవి మొదటి స్థానంలో నిలిచారు. క్విజ్ పోటీ నందు ఏపీ మోడల్ స్కూల్ చీరాలకు చెందిన పి.వి.ఎన్.ఎస్. సంతోష్, ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాల చెందిన జి.వేదశ్రీ ప్రథమ స్థానాన్ని పొందింది. దేశభక్తి గేయాల ఆలాపనలో ఏ ఆర్ ఎం హై స్కూల్ పేరాలకు చెందిన ఎండి.ఆఫన్, ఏపీ మోడల్ స్కూల్ చీరాల కు చెందిన కే మనస్విని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి డి ప్రసాదరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పాల్గొని విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

## యూటిఎఫ్ నూతన మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరావు ఏకగ్రీవం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జే. వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రం నిజాంపట్నం యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన స్వర్ణోత్సవ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని వినయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం యుటిఎఫ్ పాటు పడుతుందన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. బాపయ్య మాట్లాడుతూ అప్రెంటిస్ రద్దు రీ గ్రూప్ స్కేల్ సాధించడంలో యుటిఎఫ్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన నిజాంపట్నం మండల నూతన కమిటీ అధ్యక్షులుగా వై .శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎండి. హుస్సేన్, గౌరవ అధ్యక్షులుగా సిహెచ్. గణేష్ రావు, సహాయ అధ్యక్షులుగా ఓ. నాగరాజు, సహా అధ్యక్షురాలుగా ఎన్. సుధారాణి, కోశాధికారిగా యు. కుమార్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిఎన్నికకు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. బాపయ్య ఎన్నికల అధికారిగా పరిశాలుకులుగా జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని జిల్లా కౌన్సిలర్ డి .హరిబాబు మాలిక్, కే. రాజేష్, మార్క్, ఓ. మహేశ్వరరావు, సాంబయ్య, సుబ్బారావు ,ఆంజనేయులు, సుభాని ఖాన్, తదితరులు అభినదించారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సీడీపీవో తనిఖీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం నరసమాంబాపురం అంగన్వాడి కేంద్రాన్ని సిడిపిఓ తనిఖీ చేశారు ప్రజాదర్బార్లో అంగనవాడి కేంద్రంలో పనిచేస్తున్న కార్యకర్తపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు కేంద్రంలోని కార్యకర్త సర్టిఫికేట్‌ను వివిధ అంశాలను పరిశీలించారు. అనంతరం తదుపరి చర్య నిమిత్తం పై అధికారులకు నివేదికను సమర్పిస్తామని తెలియజేశారు. ఈ తనిఖీలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం సామ్యూల్ పాల్గొన్నారు.

## మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆరు బయట మల విసర్జన ఆపివేసి మరుగు దొడ్లను వినియోగిస్తే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాస రావు అన్నారు. కర్లపాలెం ఎంవిరాజు పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరుగు దొడ్ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన ర్యాలీ ,ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిట్టు విజయబాస్కరరెడ్డి, గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి, డిటి శ్రీదేవి ,ఈఓఆర్‌డి శ్రీనివా సరావు, కార్యదర్శి సునీత, వి ఆర్ ఓ అమానుల్లా , జడ్పీటీసీ పిట్ల వేణుగో పాల్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్లకు ఏర్పాట్లు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు మండల కేంద్రం నిజాంపట్నం లోని మెయిన్ బజార్ కు వెళ్లే సిసి రోడ్డు నుండి పాత సొసైటీ కార్యాలయం పక్కనే ఉన్న మరొక సిసి రోడ్డుకు కలిపే విధంగా నూతన సీసీ రోడ్డు నిర్మాణం కొరకు స్థలం పరిశీలిస్తున్న టిడిపి నాయకులు మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య శుక్రవారం పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.

## పేద మహిళకు తోపుడు బండి వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పేద మహిళలకు తోపుడు బండి వితరణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసినట్లు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య తెలిపారు. చుండూరి రామారావు, వెంకట సుశీల చారిటబుల్ ట్రస్ట్, కీ//శే.నాగసూరి ఆంజనేయులు (బుజ్జి ) జ్ఞా//. వారి కుమారుడు సత్యనారాయణ,(హర్ష వర్ధన ఎంటర్ప్రైజెస్.) మరియు 12వ వార్డ్ కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు సంయుక్త సౌజన్యముతో గరటయ్య కాలనీకి చెందిన పేద మహిళ చేబ్రోలు శేషమ్మకు తోడ్పాటు అందించే ఉద్దేశంతో తోపుడు బండిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలని ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేసారు. శుక్రవారం తన కార్యాలయంలో నీలం నాగేంద్రం విలేకరులతో మాట్లాడారు. సరిగ్గా 75 సంవత్సరాల క్రితం 1949 నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగాన్ని అప్పటి భారత ప్రభుత్వం ఆమోదించిందన్నారు. బ్రిటిష్ పాలనలో 200ల ఏళ్ళు బానిస బతుకులు బతికిన భారత దేశాన్ని పరిపాలించటానికి అంబేద్కర్ రాజ్యాంగం తప్పనిసరి అయ్యిందన్నారు. ఆనాటి ప్రధాని నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా ఆజాద్ లాంటి వారికి అంబేద్కర్ తన రాజ్యాంగం ముసయిదా అందించారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును రిపబ్లిక్ డే లేదా భారత గణతంత్ర దినోత్సవంగా భారత దేశ ప్రభుత్వం దేశమంతా ఉత్సవాలు జరుపుతుందన్నారు.2016లో మొట్టమొదటిసారిగా మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని గుర్తించి దేశ వ్యాప్తంగా జరుగుతుంధన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నవంబర్ 26 తేదీన 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేశారు.

## రోడ్డుపైకి మురుగునీరు

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, గ్రామ ప్రజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి-చీమకుర్తి వెళ్లే ప్రధాన రహదారి తూర్పు గంగవరం గ్రామంలో సైడ్ డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టకపోవడంతో అలాగే గ్రామంలో గ్రామ ప్రజల అవసరాల కోసం వేసిన డీ బోర్ పైపులు ప్రధాన రహదారి అనుకోని ఉండడంతో లీకులు వచ్చి కాలవ నిండి రోడ్డుపైకి మురుగునీరు మంచినీరు కలిసే కలుషితమై దోమలు, తేళ్ళు సంచరిస్తున్నాయి. గ్రామ ప్రజలు తీవ్రభయం భయ భ్రాంతులకు గురవుతున్నారు. గతంలో అనేకసార్లు పంచాయతీ అధికారులు దృష్టికి గ్రామ ప్రజలు విన్నవించుకున్న పట్టించుకోకపోవడం. సైడ్ కాలవలు పూడిక తీత పనులు చేపట్టకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్ కీర్తి వివరణ కోరగా సైడ్ కాలపై అక్రమ కట్టడాలు కట్టిన వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. వెంటనే మండల అధికార దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతామని ఆయన అన్నారు.

## మూడు ఇసుక రీచ్‌లు ఏర్పాటు



ఉలవపాడు,మేజర్‌న్యూస్: మండలంలో మూడు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశామని మండల తహశీల్దార్ వి.లావణ్య తెలిపారు. ఉలవపాడులో శుక్రవారం జరిగిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో తహశీల్దార్ ఈ విషయం చెప్పారు. బద్దిపూడి, మన్నేటికోట, ఆత్మకూరు మన్నేరులో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశా మని ఆమె తెలిపారు. ఇసుక అవసరమైన వారు ఈపోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఆమె చెప్పారు. ఇసుక తవ్వకాలు యంత్రాలతో కాకుండా మనుషులతోనే ఇసుక తవ్వ కాలు జరపాలని ఆమె స్పష్టం చెప్పారు. మండలంలో 31 రేషన్ షాపుల తోపాటు మరో 11 కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఇది ఇలా ఉండగా మండలంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్ర మాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులను ఆహ్వానించడం లేకపోవడం పట్ల ఆ పార్టీ ఎంపీటీసీలు ఫజల్, రాధమ్మ, ఫయిజున్, రమణయ్య ఈ సమావేశంలో ఆక్షేపణ వ్యక్తం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సభలు కానీ వ్యవసాయ శాఖ సభలకు తమకు పిలవడం లేదని వారు చెప్పారు. మండల అభివృద్ధి అధికారి ఎన్ విజయ సమాధాన మిస్తూ సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వ సభలకు తప్పనిసరిగా ఆహ్వానించాలని స్పష్టం చేశారు. ఎంపీపీ వాయల మస్తానమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరుణ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేతలు దాతృత్వం

### – ఆలయ భవన నిర్మాణానికి ఆర్థిక చేయూతకు హామీ

### – పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రముఖ వ్యాపార సంస్థ ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేతలు దాతృత్వం చాటారు. పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్మించతలపెట్టిన ఆలయానికి ఆర్థిక చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. శాశ్వత భవన నిర్మాణంపై ఫ్లోర్ ఖర్చు మొత్తం తామే బరాయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేతలు ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల జయరాంరెడ్డి, ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, ఆవుల సంజీవరెడ్డిలకు పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కళ్లం సుబ్బారెడ్డి, తానికొండ వెంకట్రావు, మువ్వల పార్ధసారధిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హింసకు వ్యతిరేక పక్షోత్సవాలు జయప్రదం చేయండి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజంలో రోజురోజుకు మహిళలుపై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు పక్షం రోజులపాటు హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఐద్వా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రమాదేవి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై చిన్నారుల పై జరుగుతున్న ఘోరాలు, క్రైమ్ రేటు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషం ఒక అగాయిత్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మద్యం మత్తుపదార్థాలకు నిలయంగా మారిందని, అత్యాచారాలు దాడులు, దౌర్జన్యాలు పెరిగేందుకు ఇవి దారి తీస్తున్నాయని, మద్యం, మత్తు పదార్థాలు నిషేధించి హింసను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమాన్ని మహిళలపై హింసను వ్యతిరేకించేటువంటి వారందరూ బలపరచాలని, భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు ఎన్. మాలతి, జి. ఆదిలక్ష్మి, కే. రాజేశ్వరి, బి.పెద్ద గోవిందమ్మ, పాల్గొన్నారు.

## ర్యాగింగ్, సైబర్ క్రైమ్‌పై అవగాహన

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీ గాయత్రి కాలేజ్ నందు విద్యార్థినులకు సోషల్ ఈవిల్స్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై సదస్సు నిర్వహించడమైనది. కార్యక్రమములో కందుకూరు రూరల్ ఎస్.ఐ బాలు మహేంద్ర, పోలీస్ సిబ్బంది, శ్రీ గాయత్రి కాలేజ్ డైరెక్టర్ సిహెచ్.రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులకు బహుమతులు...

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భముగా మాచవరం జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు అయిన షేక్ ఆఫ్రీన్ బేగం, .హస్విత, తేజస్వినిలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కందుకూరు రూరల్ ఎస్.ఐ బాలు మహేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మాల్యాద్రి, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పలు శుభకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లపాలెం గ్రామంలో బత్తిన వెంకయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరై వరుడు రాజేంద్రని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ దంపతులు ఆశీర్వదించారు. అనంతరం ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామంలో టిడిపి నాయకులు అడపాల రవ్వారం, వెంకాయమ్మ దంపతుల కుమార్తె నాగలక్ష్మి ఓనిల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సైబర్ నేరాలపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన



కంభం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంభం నందు శుక్రవారం జరిగిన సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ అలాగే సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో చేసే వార్తలు ప్రచారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. డిగ్రీ ఉపాధ్యాయుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరం ఉంటూ మీ భవిష్యత్తుని కాపాడుకోవాలని గంజాయి మద్యం లాంటి మత్తుకు బానిసలుగ కకూడదని మీ విలువైన జీవితానికి మీరే తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపకులు రాజేష్, పద్మావతీదేవి, యల్లమంద, సురేష్ కుమార్, జయశ్రీ పాల్గొని విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ గురించి వివరించారు.

## స్థల దాతలు శ్రావణి వెంకటేశ్వర్లు దంపతులకు సన్మానం



పొదిలి, మేజర్‌న్యూస్: ఎస్‌వికెపి కళాశాల ఎదురుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఈనెల 25వ తేదీన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థల దాతలు శ్రావణి వెంకటేశ్వర్లు ధర్మపత్ని విజయ గౌరిలను ఆహ్వానం పలికారు. శుక్రవారం శ్రావణి వెంకటేశ్వర్లు ఇంటిదగ్గర వారి దంపతులకు పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మువ్వల పార్థసారథి, కళ్లం సుబ్బారెడ్డి, యలమందా రెడ్డి, యక్కలి శేషగిరిరావు, సామంతపూడి నాగేశ్వరరావు, సోమిశెట్టి చిరంజీవి, తానికొండ వెంకట్రావు, రమణయ్య పంతులు, జి.శ్రీను, పొదిలి మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మితే చర్యలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఎవరైనా మద్యం బెల్టు షాప్‌లు నిర్వహించి, అక్రమ మద్యం అమ్మితే యెడల వారిపై కటినమైన చర్యలు తీసుకొని, తాట తీస్తానని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. ఇప్పటికే పుల్లలచెరువు మండల పరిధిలో మధ్యం బెల్టు షాప్‌లు గతములో నిర్వహించిన వ్యక్తులు మరల నిర్వహిస్తున్నరని అనుమానం ఉన్న వ్యక్తులు 25 మందిని గుర్తించి వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి, పుల్లలచెరువు తహశీల్దార్ వద్ద హాజరుపరచినట్లు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.

## గుండ్లాపల్లిలో అక్రమ మద్యం పట్టివేత



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుండ్లాపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ప్రమోద్ అనే వ్యక్తిని మద్దిపాడు పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో అతని వద్దనుండి ఏడు క్వార్టర్ బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు పంపనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అవధూత స్వామి సమాధిని దర్శించుకున్న కృష్ణభగవాన్



చీరాల, మేజర్‌న్యూస్: సినీ నటుడు కృష్ణ భగవాన్ శుక్రవారం చీరాలలోని వైకుంటపురంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అవధూత స్వామి ఆశ్రమాన్ని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవధూత స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు కృష్ణ భగవాన్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణ భగవాన్ మాట్లాడుతూ అవధూత స్వామి సమాధిని దర్శించుకునేందుకు చీరాలకు వచ్చినట్లుగా తెలిపారు.

## వైభవంగా శ్రీమల్లేశ్వరస్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం దేవస్థాన ఆలయ ట్రస్టీ కొడాలి శంకరరావు ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయం మేళ తాళాలతో ధర్మకర్త కొడాలి శంకర్రావు ఇంటి వద్ద నుండి మారేడు దళములతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడాలి పాన కాలరావు తదితర భక్తులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ఎంపీడీవో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవకోనలో మండల పరిషత్ అభి వృద్ధి అధికారి యం.రంగసుబ్బారాయుడు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించిన అనంతరం ఎంపిడిఓ దంపతులు శ్రీత్రిముఖదుర్గ భర్గలేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రంగసుబ్బారా యుడు దంపతులు, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, విక్రం, దేవస్థానం, సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో సూరేపల్లి విద్యార్థుల ప్రతిభ




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయిలో బాపట్ల మునిసిపల్ హైస్కూల్ నందు నిర్వహించబడిన పోటీల్లో భట్టిప్రోలు మండలం సూరేపల్లి వి.పి.అండ్ జి.యస్. యమ్.హైస్కూల్ విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.ఇందులో భాగంగా వక్తృత్వ పోటీలో బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న శనగపల్లి నవ్య ప్రథమ స్థానం సాధించినది. క్విజ్‌లో బాలుర విభాగంలో 10 వ తం^గతి విద్యార్థి ఆరేపల్లి బాలవేంకట శ్రీనివాస్ ద్వితీయ స్థానం సాధించగా బాలికల విభాగంలో శనగపల్లి నవ్య ద్వితీయ స్థానం సాధించినదనీ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల పాలకవర్గ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు అభినందించారు.

# అయ్యప్పస్వామి పడిపూజలో గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తోట వెంగన్న పాలెం గ్రామంలో కూటాల పవన్, కురాకుల సురేంద్ర అయ్యప్ప స్వామి మాల ధరించి పడి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తూర్పు గంగ వరం అయ్యప్ప స్వామి గుడి ప్రధాన అర్చకులు గురుస్వామి డాక్టర్ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. వినాయక సుబ్రహ్మణ్య అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి డాక్టర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ తోట వెంకన్నపాలెం గ్రామంలో మంచి నీటి సమస్య అధికంగా ఉన్నదని మా దృష్టికి రావడం జరిగింది. గ్రామంలో మంచినీటి సమస్య తీర్చడానికి మా సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో సర్వ మాలధార స్వాములు పార్టీ అధ్యక్షులు ఓబు ల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి రాచకొండ వెంకట్రావు బీసీ నాయకులు పిన్నికి రమేష్ బాబు, జనసేన పార్టీ అధ్య క్షుడు కూటాల ప్రసాదు, వలి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాత ప్రభువే శరణం అయ్యప్ప



పామూరు, మేజర్‌న్యూస్: 45 రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అదృష్టం గా భావిస్తున్నామని అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్, చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివా సులు అన్నారు. పట్టణంలోని నడిబొడ్డున వెలసిన ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని మలినేని శ్రీనివాసులు ఏర్పాటు చేశారు. ముందుగా అయ్యప్ప స్వామి ఆలయానికి వారి కుటుంబ సభ్యులతో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివా సులు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా నియమ నిష్ఠల తో అయ్యప్ప మాల ధరించి నిత్యం పూజలు నిర్వహి స్తున్న అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నదానం మహాదానం అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఏటా అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మిరియం రామారావు దంపతులు, మలినేని వెంకటనారాయణ దంపతులు, మిరియం పరమేశ్వరరావు దంపతులు, అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గుత్తి రాజా, గురుస్వామి పట్టాభి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ బాపట్ల జిల్లాలో సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాలు జరపాలన్నారు. ఈ సమావేశాలు నిర్వహణకు ప్రతి పాఠశాలలలో 12 కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులతోనే ఆహ్వాన పత్రికలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించే అంశానికే అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. మండల స్థాయిలో అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే జయప్రదం అవుతాయన్నారు. ఉన్నత స్థాయిలోకి ఎదిగిన పూర్వ విద్యార్థులను, దాతలను ఆహ్వానించడంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డి ఈ ఓ పురుషోత్తం, జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పిజిఆర్ఎస్‌కు విశేష స్పందన: కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: ఎస్టీల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి స్పష్టం చేశారు.ఎస్టీల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ కు విశేష స్పందన లభించింది. మా సమస్యల పరిష్కరించండి అంటూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎస్టీలు వినతి పత్రా ల ద్వారా కలెక్టర్‌ను వేడుకున్నారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మరి కొన్నిటికి పరిశీలన నిమిత్తం ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఇంటి స్థలం లేని ప్రతి ఎస్టీ కుటుంబానికి నివాస భూమి కేటాయిం చడా నికి అధికారులు సర్వే ప్రక్రియ ప్రారంభించాలని కలె క్టర్ ఆదేశించారు. తొలుత ఆధార్ కార్డుల సర్వే పూర్తి చేయాలని, ఇల్లు లేని వారందరికీ ఇంటి పట్టాలు ఇచ్చే లా భూమి గుర్తించాలన్నారు. ఆయా కాలనీలలో ప్రభు త్వ భూములు ఖాళీగా ఉంటే ఎస్టీలకు కేటాయించాలన్నారు.

# ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ డిసెంబర్ 7వ తేదీన ప్రతి పాఠశాలలో నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ చెప్పారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ప్రతి విద్యార్థికి హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిధర్ ప్రకటించారు. ప్రయోగాత్మకంగా ప్రతి నియోజకవర్గానికి ఐదు పాఠశాలలను ఎంపిక చేసి అందులోని విద్యార్థులందరికీ హెల్త్ కార్డులు ఇస్తామన్నారు. బడి వైపు ఒక అడుగు-తల్లిదండ్రులతో ముచ్చట్లు కార్యక్రమాల నిర్వహణపై ప్రణాళి కలు రూపొందించుకో వాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల పై చర్చించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా నుంచి విద్యాశాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి జనార్ధన్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే బిఎన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపీ సచివాలయంలో రాష్ట్ర రోడ్డులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని వారి ఆఫీస్‌లో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్డులు గురించి మంత్రితో ఎమ్మెల్యే చర్చించి రోడ్డులలో బాగా గుంతల పడడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దాని కొరకు నిధులను కేటాయించి రోడ్లులు వేయాలని మంత్రిని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

## ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఏసి) సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియచేశారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్‌సీసీ కమాండర్‌ను కలసిన మాజీ సైనిక సంఘాల ప్రతినిధులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గుంటూరు శ్యామలా నగర్లోని ఎన్ సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలో మాజీ సైనికులకు సంబంధించిన పలు సమస్యలపై మాజీ సైనికులకు ఎన్ సీసీ క్యాంటీన్లో అందుతున్న సౌకర్యాలపై గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ ఎం చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి గుంటూరు మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట రామి రెడ్డి, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ నరసింహం, గుంటూరు అసోసియేషన్ సత్యనారాయణ, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా తదితరులు చర్చించారు.

## అసెంబ్లీ అంచనాల కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ అంచనాల ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నికయ్యారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎన్నిక జరిగింది. ఎన్నికల్లో అసెంబ్లీ కమిటీలలో కీలక శాఖలలో ఒకటైన అంచనా కమిటీలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రాధాన్యత లభించింది. రాష్ట్ర అభివృద్ధికి పనుల అంచనాల కమిటీ కీలకంగా ఉంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆయా కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు.

# నెలాఖరులోపు డిజిటలైజేషన్ పూర్తి చేయాలి: కలెక్టర్



టంగుటూరు మేజర్‌న్యూస్:జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిడిసిసి బ్యాంకు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలసి మండలంలోని కొణిజేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చేపట్టిన డిజిటలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసు కున్నారు. కంప్యూటరీకరణ ప్రాజెక్టుకు సంబంధించిన ఎఫ్.హెచ్.ఆర్, ఎఫ్.వి.ఆర్, సైట్ ప్రిపరేషన్, హార్డ్‌వేర్ పరికరాలు, ఇన్‌స్టాలేషన్, డిసిటి డేటా (సభ్యత్వం, డిపాజిట్లు, భూమి, పెట్టుబడులు, రుణాలు), డిసిటి సైన్ ఆఫ్, టి8 సర్టిఫికేట్, ప్రీ మైగ్రేషన్ ప్రాసెస్, సొసైటీ ట్రైల్ బ్యాలెన్స్, టి 12 సర్టిఫికేట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్‌ల కంప్యూటరీకరణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంద న్నారు. ఈ నెలాఖరు నాటికి జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి డిసెంబరు నుంచి లావాదేవీలన్నీ కంప్యూటర్ ద్వారానే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు ఎజిఎం సుభాని, సిఈఓ భాను ప్రత్యూష, బ్రాంచ్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: రైతులు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, రైతులు సంక్షేమమే టిడిపి ధ్యేయమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం దర్శిలోని ఆమె నివాసం వద్ద పాల్గొని రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ అన్నదాత బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది. అందుకే మన కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం రైతన్నల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం దేవుని దయ ప్రకృతి కరుణతో పుష్కలంగా వర్షాలు పడ్డాయి డ్యాములన్ని నిండాయి ఇక పంటలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు వ్యవసాయ అధికారులు, మేము పొలం బాట పెట్టాం రైతన్న సంక్షేమం కోసం పాటుపడుతున్నామన్నారు. ఇలా రైతుల అభివృద్ధి కోసం మన ప్రభుత్వం ఎప్పుడు ముందుండి పనిచేస్తుందని తెలియజేస్తున్నామన్నారు. అంతేకాకుండా దర్శి ప్రాంతంలో కూరగాయల సాగు, సాగరు కాలములలో సక్రమంగా నీరందేందుకు పంటల పర్యవేక్షణకు వ్యవసాయశాఖ అధికారులు, ఎన్ఎస్పి అధికారులు సమిష్టిగా కృషి చేసేందుకు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా అధికారులు ఎ.డీ.ఎ కె.బాలాజీ నాయక్, ఎఓ వి.బాలకృష్ణ నాయక్, వి.ఎ.ఎ డి.అరుణ తదితర అధికారులు, రైతులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సంస్కృతి సమితి చైర్‌పర్సన్‌గా తేజస్వీ బాధ్యతలు

### పుష్పగుచ్చాలతో ఎంపి మాగుంట శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విజయవాడ బెరం పార్క్, హరితా హెటల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్‌గా పొడపాటి తేజస్వి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆమెకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా పై స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

## నారా లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రజా పద్దుల కమిటీ ఓటింగ్ అనంతరం తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు.

## ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యునిగా కందుల నారాయణరెడ్డి నియామకం



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, ఏపీ అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థుల గైర్హాజరు శాతం తగ్గించాలి: డీఈఓ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరు శాతాన్ని తగ్గించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అల్లూరు, కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా కొత్తపట్నం స్కూల్లో పనిచేస్తున్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి పనితీరును అభినందించారు. హెచ్ఎం పనితీరును బట్టి ఉపాధ్యాయుల పనితీరు కూడా ఆధారపడి ఉంటుందన్నారు. కొత్తపట్నం హై స్కూల్ ప్లస్‌లో సర్దుబాటు ప్రక్రియలో వచ్చిన కామర్స్ ఎకనామిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టులకు టీచర్లను వెంటనే ఆయా మండలాల నుండి రిలీవ్ చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హై స్కూల్ ప్లస్‌కు రావలసిన టీచర్ల పై ఎంఈఓలను మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఒకటి తులసి కుమారి ఎంఈఓ 2 పద్మావతి అల్లూరు కొత్తపట్నం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మైథిలి, ఎం. శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, డిసీఎం, మంత్రులకు అభినందనలు తెలిపిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల



పొదిలి,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా తనను ఎంపిక చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, స్పీకర్ అయ్యన పాత్రుడు, ఐటీ మంత్రి నారాలోకేష్ లకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకముతో ఈ పదవి ఇచ్చినందుకు తగిన న్యాయం చేస్తానన్నారు.

## 28న కార్తీకమాసం కోటి దీపోత్సవం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని టీ.టీ.డి కళ్యాణ మండపంలో 28వ తేది సాయంత్రం 6 గంటలకు కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వ హణను శుక్రవారం శ్రీషిర్డీ సాయిబాబా మందిరం నెహ్రూబజార్ మార్కాపురం కళ్యాణ మంటపం నందు జరిగిన సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. కోటి దీపోత్సవంలో శివభక్తులు తాళ్ళయపాలెం పీఠాధిపతు లు శివ స్వామి, యక్కలి రాఘవులు అంతర్జాతీయ విశ్వ హిందూ పరిషత్ సహా కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ఆ రోజు శివ పార్వతులు కు విశిష్ట పూజ కార్యక్రమాలు, భజన, దీపోత్సవం, నక్షత్ర హారతి, కర్పూర హారతులు వేద పండితులచే నిర్వహించి ఆ తరువాత తీర్థ ప్రసాదాలు వినియోయం ఉంటుందని విశ్వ హిందూ పరిషత్ గౌరవాధ్యక్షులు గోపాలుని హరిహరరావు తెలిపారు. కోటి దీపోత్సవం కార్యక్రమం విశ్వహిందుపరిషత్, సనాతనహిందూధర్మం పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు విశ్వహిందుపరిషత్ అధ్యచులు ఇమ్మడిశెట్టి వీర రావు తెలిపారు. పట్టణంలోని ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

# జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపిక







పంగులూరు, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి ఖో ఖో పోటీల్లో రాష్ట్ర జట్టు క్రీడాకారులు అత్యుత్తమంగా ఆడి విజయకేతనం ఎగరవేయాలని కళాశాల పిడి, రాష్ట్ర ఖో ఖో సంఘ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి అన్నారు. ఈనెల 25 నుండి 29 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆలీగర్ పట్టణంలో జరిగే 43వ జూనియర్ బాలబాలికల జాతీయస్థాయిలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలురు జట్టుకు గత 20 రోజుల నుండి స్థానిక ఎమ్మెస్సార్ అండ్ బిఎన్ ఎం జూనియర్ కళాశాల ఆవరణలోని ఎస్ ఆర్ ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర జట్టుకు కోచ్ గా ప్రకాశం జిల్లా డీఎస్సీ కోచ్ డిఎల్ రెడ్డి వ్యవహరిస్తారన్నారు. క్రీడాకారులకు గత 20రోజుల నుండి భోజన వసతులు కల్పించిన పంగులూరు గ్రామ పెద్దలకు, చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావుకు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి కృతజ్ఞ తలు తెలిపారు. రాష్ట్ర బాలురు జట్టుకు నెల్లూరు పీడీ రాజా, బాలికల జట్టుకు ఎస్సార్ స్పోర్ట్స్ తరపున మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు క్రీడా దుస్తులను అందజేశారు. వీరికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే భాస్కర్ రావు, బి కాశీ విశ్వనాథ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామ పెద్దలు రాయిని వెంకట సుబ్బారావు, జాగర్లమూడి సుబ్బారావు (జే కే సి), బాచిన చౌదరి బాబు, పిడి మేకల సీతారామిరెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. క్రీడాకారులు ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభిలాషించారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య, రాష్ట్ర ఖో ఖో చీఫ్ పాటర్న్ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు టి ఎస్ ఆర్ కె ప్రసాద్, రెఫరీస్ బోర్డ్ కన్వీనర్ ఎం వి ఎస్ ఎస్ ప్రసాద్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి అభినందించారు.

### రాష్ట్ర ఖోఖో బాలుర జట్టు

ఎస్ మహేష్ బాబు (ప్రకాశం), ఐ వీరేంద్ర (ప్రకాశం), జి ప్రవీణ్ కుమార్( ప్రకాశం), ఎన్ భరత్ కుమార్ (ప్రకాశం), సిహెచ్ బాజీ బాబు (ప్రకాశం), టి తిమోతి (కృష్ణ), ఎస్.కె ఆసిఫ్ ఖాన్ ( కృష్ణ), జె జయ సూర్య తేజ (కృష్ణ), కే వీరేష్ (కర్నూల్), బి గౌరీ శంకర్ (తూర్పుగోదావరి), టి రవి (విజయనగరం), పి.జయవర్ధన్ (విశాఖ పట్నం) , ఎన్ హరికాంత్ (చిత్తూరు), పి.వరుణ్ (చిత్తూరు), ఎన్ ఉజ్వల్ (నెల్లూరు), జట్టుకుకోచ్ గా డియల్ రెడ్డి (ప్రకాశం), మేనేజర్ గా షేక్ అహమ్మద్ (ప్రకాశం) వ్యవహరిస్తారని రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతా రామిరెడ్డి తెలిపారు.

## బెల్టుషాపులపై దాడులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండల కేంద్రమైన వేమూరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాప్ పై దాడి చేసి 22 మద్యం సీసాలు పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రవికుమార్ తెలియజేశారు. గురువారం రాత్రి వేమూరు శివారులో ఒక వ్యక్తి అక్రమంగా 22 మద్యం బాటిళ్లు కలిగి ఉండి వాటిని విక్రయిస్తున్నట్టు గమనించి దాడి చేసి పట్టుకున్నామన్నారు. ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలియజేశారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుమూరు గ్రామంలో శుక్రవారం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు గురించి రైతులకు అవగాహన తగు సూచనలు చేశారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మద్యం బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. శుక్రవారం మండలంలో బెల్ట్ దుకాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్ల పక్కన ఉండే షాపుల్లో పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజు వివిధ గ్రామాల్లోని దుకాణాలపై నిఘా ఉంచుతామని బెల్ట్ షాప్ నిర్వహించే వారిని పట్టుకొని జైలుకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఎన్జీవో కాలనీలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహాలు ,పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు వల్ల దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ప్రస్తుతం జ్వరాలపై జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది పక్కగా చేపట్టాలని, జ్వరం వంటి లక్షణాలు ఉంటే అర్బన్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్లు, లేదా కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జ్వర పీడితులు చికిత్స పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## స్పౌస్ కోటా కింద నెలలోనే పింఛను మంజూరు

అద్దంకి,మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందుతున్న వారిలో భార్యా లేదా భర్త ఎవరైనా స్వర్గస్తులైన ఎడల మిగిలిన వారికి స్పౌస్ కోటా క్రింద వెంటనే తదుపరి నెలలోనే పింఛను మంజూరు చేయబడు ఉందని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు. ఈ విషయమును గమనించి భార్యా లేదా భర్త స్థానములో స్పౌస్ కోటాలో పింఛను పొందుటకు మీ సచివాలయములలో అర్జీ దాఖలు చేసుకొన వలసినదిగా తెలిపారు. అదేవిధంగా టెంపరరీ మైగ్రేషన్ క్రింద మొదటి నెల పింఛను తీసుకోని వారికి రెండవ నెల నందు రెండు నెలల పింఛన్ కలిపి ఇవ్వబడుతుందని, అదేవిధంగా రెండు నెలలు పింఛన్ తీసుకోని వారికి మూడో నెలలో మూడు నెలల మొత్తము పింఛను సొమ్ము కలిపి అందజేయబడునని కమిషనర్ తెలిపారు.

# గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అడవి బిడ్డలుగా చెప్పుకునే ఆదివాసుల గిరిజన గూడేంలు విద్య, వైద్యంతో కూడిన ఇరవై ఐదు రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కలిగి ఉంది. గిరిజనుల సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమమే 'ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారులు మరియు ఐటిడిఎ సారథ్యంలో పుల్లలచెరువు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వాసంతరావు నాయక్ ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలం గారపెంట, మురికిమల్ల గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు డిసెంబర్ వరకు జరుగుతాయి. ఈ గిరిజనుల సాధికారిత అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నాయి అని అన్నారు. గిరిజన ఆడపిల్ల చదువు కోవాదం వారి హక్కు ప్రతి ఆడపిల్లను విద్యావంతులుగా చేసుకోవాలిన భాధ్యత మీపైన ఉన్నాడని అన్నారు.సమాజంలో ఆడపిల్లల పై హింస, గృహ హింస చెలరేగిపోతుందని అన్నారు. గిరిజన ప్రాంతాలు ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే విద్య వైద్యం, రోడ్లు, నీరు, కరెంట్, ఇల్లు నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసులు, మండల స్వచ్ఛ భారత్ రీసోర్స్ కో ఆర్డినేటర్ శామ్యూల్, ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల బయన్న, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు నూతన కార్యవర్గం ఎన్నిక



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ రేపల్లె డిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం రేపల్లె డిపోలో జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పి కమలాకర్, అధ్యక్షులుగా కే బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులుగా జె సి హెచ్ శేఖర్, వి ఎస్ ఎస్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఎం ఎస్ రావు కార్యదర్శిగా, డిఎస్ చిట్టిబాబు కోశాధికారిగా, వివి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శులుగా, ఎల్వి రావు ఏ నవీన్ పబ్లిక్ సెక్రెటరీగా, ఎస్.కె రహిమాన్. అసిస్టెంట్ కార్యదర్శులుగా, బేబీ కుమారి, వీ కనకారావు, పిఎస్ ఆంజనేయులు ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా, ఎం.వి రావు, ఎన్ వి సుబ్బారావు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం డిపో మేనేజర్ ఇంచార్జ్ రాజశేఖర్ ను కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఇన్చార్జి డిపో మేనేజర్ రాజశేఖర్ అభినందించారు. డిపోలోని సమస్యలను సమిష్టిగా ఐకమత్యంతో డిపో అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను యూనియన్ నాయకులు కార్యవర్గ సభ్యులు అయిన ఆకు రాతి రంగనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

# యూటీఎఫ్ కార్యాలయానికి విశ్రాంత ఉపాధ్యాయుల వితరణ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల కేంద్రంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు తరచు జరిగే ఉపాధ్యాయుల సమావేశాల నిమిత్తం సుమారు 6వేల రూపాయల విలువచేసే డబుల్ డెస్క్ టేబుల్ ను భట్టిప్రోలు ఎంపీపీ ఎస్(డి ఎస్)విశ్రాంత ఉపాధ్యాయులు కొడాలి లక్ష్మీ కాంతారావు కార్యాలయానికి వితరణ చేశారు.అలాగే గత సెప్టెంబర్ 30వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరు జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన కూచిమంచి శివరామకృష్ణ ఐదువేల రూపాయలను కంప్యూటర్ కొనుగోలు నిమిత్తం మ్యాచింగ్ గ్రాంట్ గా నిధులు సమకూర్చుట జరిగినది. ఈనెల 24వ తారీఖున బాపట్లలోని సూర్యకాళీ ఫంక్షన్ ప్లాజా నందు జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేసే విధి విధానాల నిమిత్తం యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో తాజాగా భట్టిప్రోలు మండల కార్యవర్గ సభ్యులుగా ఎంపిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు ఎండి అల్తాఫ్ హుస్సేన్,వి.సురేష్ కుమార్ మరియు గౌరవ అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు చేతుల మీదుగా సదరు విశ్రాంత ఉపాధ్యాయులను శాలువా,పూలమాలలతో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భ ంగా యుటిఎఫ్ సీనియర్ కార్యకర్త ఎం.ఎ.అయూబ్ ప్రసంగిస్తూ అటు విద్యారంగంలోనూ ఇటు యుటిఎఫ్ మండల కార్యవర్గంలోనూ కాంతారావు,శివరామకృష్ణ అందించిన సేవలు,సహకారం మరువరానివని కొనియాడారు.

# బెల్టు షాపులు నిర్వహిస్తే జైలుకే



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఎవరైనా అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే సంబంధిత నిర్వాహకులు జైలుకెళ్లడం ఖాయమని ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు బెల్ట్ షాపు నిర్వాహకులకు హెచ్చరించారు. టంగుటూరు మండలంలోని అనంతవరం గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కటుకూరి కోటేశ్వరరావును అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని నిందితుడు పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మండలంలోని జయవరం గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న చుండి జయరావును అదుపులోకి తీసుకొని అతను వద్దనుండి ఆరు మద్యం చేశానని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎవరైనా అక్రమంగా బెల్టు షాపులను నిర్వహిస్తే ఆ వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని తెలి పారు. మండలంలోని గ్రామ ప్రజలు తమ గ్రామాలలో ఎవరైనా మద్యం బెల్టును నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. సమాచారం అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచి అక్రమ బెల్టు దుకాణం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

# 7న పేరెంట్స్,టీచర్స్ సమావేశం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: డిసెంబర్ 7 తారీకున మెగా పేరెం ట్స్, టీచర్లుతో సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యా లయంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయా హైస్కూల్ లో విద్యార్థుల తల్లిదం డ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల దాతలతో కలసి చర్చిం చుకోవడం ద్వారా పాఠశాలకు కావలసిన కనీస సౌకర్యాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థుల విద్యకు సంబంధించి లోటుపాట్లును తల్లిదండ్రులు సమక్షంలో సరిచేయడం, తల్లిదండ్రులకు రంగోళి,తగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## వృద్ధులకు పండ్లు, బెడ్ షీట్స్ అందచేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఉన్నటువంటి ముళ్లపాడు పంచాయతీ జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం లక్ష్మీదేవి, ఏఎన్ఓ విడతల నెమలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు గిద్దలూరు పిఆర్ కాలనీలో సంజీవిని సంజీవిని అనాథ వృద్ధాశ్రమం సందర్శించారు. విద్యార్థులకు ఆశ్రమం గురించి అవగాహన కల్పించారు. వృద్ధులకు బ్రెడ్స్, ఫ్రూట్స్, బెడ్ షీట్ ఇవ్వడం జరిగినది. సంజీవిని వృద్ధాశ్రమానికి మా సహాయంగా ఎల్లవేళలా ఉంటుంది తెలియజేశారు. ముల్లపాడు జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం లక్ష్మీదేవి, దస్తగిరి, ఖాన్ పాల్గొనడం జరిగింది.

## టీడీపీ కార్యకర్తకు ముత్తుముల దివ్యేష్ నివాళి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఓబుళరెడ్డిపల్లె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన టీడీపీ కార్యకర్త మండ్ల కాశీనాయుడు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి గిద్దలూరు ఎమ్మెల్యే కుమారుడు ముత్తుముల దివ్యేష్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. వారితో పాటు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.

## నాటుసారా స్థావరంపై ఎక్సైజ్ పోలీసుల దాడి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరంపై గిద్దలూరు ఎక్సైజ్ సీఐ ఎం.జయరావు ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని రెండు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. 300 లీటర్ల బెల్లపుటను ధ్వంసం చేశారు.

## మద్యం అమ్మకాలపై తనిఖీలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంటలోని సంగటి హొటల్లు, డాబా హొటల్, బడ్డీ కోట్లలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మద్యం అమ్మకాలు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని, మద్యం తాగిం చకూడదని వారికి నోటీసులు పెద్దార వీడు ఎస్సై అందచేశారు. ఈ కార్యక్రమ ంలో స్థానిక హొలీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో మార్పులు: ఎంపీడీవో

పంగులూరు, మేజర్‌న్యూస్: రెండు నెలలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ తీసుకోకపోయినా, మూడవ నెలలో మూడు నెలల పింఛన్ మొత్తం అందజేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.స్వరూపారాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. శాశ్వత వలసగా నమోదు చేయబడిన వారు పింఛన్ నిలుపుదల చేసిన మూడు నెలల లోపల రోల్ బ్యాక్ ప్రతిపాదన సంబంధిత అధికారులకు సమర్పించినచో పెన్షన్ పునరుద్ధరించబడుతుందని తెలిపారు. కానీ గతములో నిలుపుదల చేసిన పెన్షన్ రొక్కము రాదని, పునరుద్ధరించబడిన నెల నుండి మాత్రమే పెన్షన్ రొక్కము అందజేస్తామని ఎంపీడీవో స్వరూప రాణి తెలిపారు.

## అక్రమ ఇసుక సైబర్ క్రైంలపై అవగాహన సదస్సు



గుడ్లూరు మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన గుడ్లూరు ఎన్టీఆర్ విగ్రహం, కమ్మపాలెంలో గుడ్లూరు సిఐ మంగారావు, తాసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానం కారణంగా మొబైల్ ఫోన్లు ఇతర గాడ్జెట్‌లను ప్రజలు ఎక్కువగా వినియోగించడం ఆసరాగా తీసుకున్న కొంతమంది సైబర్ స్కామర్లు అనవసరపు ఆన్లైన్ లింకులను ప్రజలకు పంపిస్తూ వారి వద్ద నుండి ఖాతాలలో ఉన్న నగదు తస్కరిస్తున్నారని కావున ప్రజలు తమ మొబైల్ ఫోన్లకు వచ్చిన అనవసరపు ఫోన్లను, మెసేజ్లకు స్పందించవద్దని వారు తెలియజేశారు. హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు మండల పరిషత్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫరూఖా షుబ్లీని కలసిన మైనార్టీ నేతలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు పూల బాబు ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీని మర్యాద పూర్వకంగా కలసి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సయ్యద్ పూల బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫారూఖ్ కలిసి దోర్నాలలో సొంత ఇల్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు అయ్యేలాగా ప్రయత్నిస్తానని చెప్పారు.

## పప్పుదినుసుల సాగు లాభసాటి : ఏవో

పంగులూరు, మేజర్‌న్యూస్: పప్పుదినుసుల సాగు చేపట్టడం ద్వారా రైతన్నలు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చగలు గుతారని వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండ మంజులూరు, కోటపాడు గ్రామాల్లో పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ వంటల సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని మండలవ్యవసాయాధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిబ్బంది సైలీష్, అక్షరణి, కోటపాడు పంచాయతీ కార్యదర్శి గ్రామనాయకులు నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాల కేసులను చేధించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం పరిధిలోని వలేటివారిపాలెం మండలంలో ఇటీవల జరిగిన వరస దొంగతనాల కేసును కందుకూరు పోలీసులు చేదించారు. ఈ సందర్భంగా డిఎస్పీ డి.ఎస్.పి సిహెచ్‌వి.సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 7న మద్దులూరి ప్రభాకర్ ఇంటికి తాళం వేసిన సందర్భంలో తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారు దొంగతనం చేసి వాహనంపై గుంటూరుకు చెందిన పాత నేరస్తులు చిల్లర సురేష్, కావలి బాలకృష్ణారెడ్డి నగరకు చెందిన సయ్యద్ ఫయాజ్ వెళ్లారని అన్నారు. వీరు పాత నేరస్తులని పేర్కొన్నారు. అదేవిధంగా జులై నెలలో వలేటివారిపాలెం మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో పొడపాటి రమణమ్మ ఇంటికి తాళం వేసి ఉండగా తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈదొంగతనాలను ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లాఎస్పీ కృష్ణకాంత్ ఆదేశానుసారం గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మంగారావు వలేటివారిపాలెం మండల ఎస్సై మదిరి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం ఇరువురు నిందితులు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచరిస్తూ ఉండగా పోలీసులు అదుపులలోకి తీసుకొని విచారించారన్నారు. దొంగిలించబడిన 110 గ్రాముల బంగారం 900 గ్రాముల వెండి ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరచకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపెట్టిన వలేటివారిపాలెం ఎస్సై మరిధి నాయుడు కానిస్టేబుల్ జై మునికృష్ణ, ఎన్ కిషోర్, కే మహేంద్రాలను డిఎస్పీ అభినందించారు.

## వృద్ధులకు క్విస్ ఎన్‌సీసీ విద్యార్థులు నిత్యావసరాలు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్‌సీసీ క్యాడెట్లలో సామాజిక సంక్షేమం, సామాజిక సేవ పట్ల నిబద్ధత కలిగించేందుకు క్విస్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ సీసీ వింగ్ చొరవ తీసుకుంది. దాంట్లో భాగంగా ఎన్ సీసీ క్యాడెట్లు శుక్రవారం ఉదయం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. బిడ్డలకు దూరంగా ఉంటూ వృద్ధాశ్రమాల్లో జీవనం గడుపుతున్న వారితో మాట్లాడి, వారి అవసరాలను తెలుసుకున్నారు. వృద్ధులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. వాటితో పాటుగా పాలు, పండ్లు, బ్రెడ్ లాంటివి అందజేశారు. ఎన్ సీసీ క్యాడెట్లు, క్విస్ కళాశాల ఎన్ సీసీ వింగ్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ద్వారా వృద్ధులు ఆనందం పొందటమే కాకుండా విద్యార్థుల్లో కూడా సామాజిక బాధ్యత పెరుగుతుందని, విలువలు పెంపొందుతాయని కళాశాల ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్. ఎన్. సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్. ఎన్. శ్రీగాయత్రి అన్నారు.

## కార్పొరేట్ శక్తులు కోసం పని చేస్తున్న బిజెపి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సిపిఎం ముండ్లమూరు మండల నాలుగో మహాసభ వేంపాడులో ఘనంగా ప్రారంభమయ్యాయి. పంట ఏడుకొండల అధ్యక్షతన జరిగిన మహాసభల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు జాల అంజయ్య మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో ప్రజల బిజెపికి తగిన మెజార్టీ ఇవ్వలేదు ఎన్డీఏ పక్షాల మద్దతుతో ప్రభుత్వ ఏర్పడిన గత ఆర్థిక విధానాల్ని దూకుడుగా అమలు చేస్తుందని కార్పొరేట్ల కోసం జెమినీ ఎన్నికలు అంటూ రాజ్యాంగ ప్రజల స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ప్రజలఅసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు సనాతన ధర్మం పేరుతో హిందుత్వ ఎజెండాను ప్రజలపై రుద్దుతుందన్నారు ఈ మండలంలో భూపోరాటాలు కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సాగర్చివరి భూములకు నీరు అందించాలని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని క్రాఫ్ ఇన్సూరెన్స్‌లో వోల్టేజీ సమస్యల పరిష్కారం కోసం సిపిఎంకృషి చేసిందని ఆంజనేయులు, హనుమంతరావు అన్నారు.

## చిన్నదోర్నాలలో ఫ్రైడే డ్రైడే



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని చిన్న దోర్నాల పరిధిలోని చిన్న దోర్నాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పాటించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా సీజనల్ డిసీజెస్ మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండ నివారించ వచ్చు అని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రాణి, ఆశా ప్రియాంక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బెల్టుషాప్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ మురళీ హెచ్చరించారు. మండలంలో ఎక్కడా బెల్ట్ షాప్ నడవకూడదని గతంలో బెల్ట్ షాప్‌లు నిర్వహించే వాళ్ళని స్టేషన్‌కి పిలిచి సిఐ రామారావు, ఎస్ఐ మురళీ వాళ్ళకి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా మద్యం విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

తర్లుపాడు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పి ఆర్.దామోదర్ దాస్ ఆదేశాల మేరకు తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు తర్లుపాడు గ్రామంలో గల జిల్లాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్ అధ్యక్షతన విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలు, పిల్లలపై నేరాలు, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు ఎస్ఐ బ్రాహ్మనాయుడు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కలలను విద్యాభ్యాసం ద్వారా కలలను సాకారం చేసుకోవాలని ద్వారా తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ పేరు తెచ్చుకోవాలని మత్తు పదార్థాలు, సైబర్ మోసాలకు అలవాటు పడి భవిష్యత్తును గ్రహ పాటుగా నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, హోంగార్డ్ రఫీ పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాములను డిఆర్వో ఓబులేసు తనిఖీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం) గోదాములను జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా త్రోబాల్ పోటీలు ప్రారంభం



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా త్రోబాల్ క్రీడా పోటీలను హెచ్‌ఎం ప్రారంభించారు. జిల్లా త్రోబాల్‌పోటీలకు ఉమ్మడి జిల్లాలోని మొత్తం 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. క్రీడలను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుప్రసాద్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వివిధప్రాంతాల నుండి వచ్చిన 20మంది వ్యాయామ ఉపా ధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, గ్రామసర్పంచ్, నూతన విద్యాకమిటీ ఛైర్మన్ పాల్గొన్నారు.

## చేవూరులో పొలంబడి

గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల పరిదిలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షత న పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరును ఆశించే తెగుళ్ళ బారినుండి సమర్ధవంతంగా పంటను కాపాడుకొనవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమములో గ్రామ, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు షారుక్ ఖాన్, శైలజ, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును అడ్డుకున్న సిపిఎం బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్లు పెట్టటాన్ని సిపిఎం నాయకులు అడ్డుకున్నారు. స్థానిక నాగేంద్రనగర్‌లోని అద్దాలు తయారు చేసే చిన్న పరిశ్రమకు బిగిస్తున్నా స్మార్ట్ మీటర్‌ను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలలో భాగంగా వ్యాపార సముదాయాలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని దానికి భిన్నంగా నేడు స్మార్ట్ మీటర్లు పెట్టడం సరికాదని అన్నారు, స్మార్ట్ మీటర్ల బిగింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 18 వేల కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీల భారం ప్రజలపై వేతసిందని ఇప్పుడు స్మార్ట్ మీటర్ల భారాన్ని కూడా వినియోగదారులపై వేస్తుందని కావున ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రభుత్వం కూడా స్పందించి స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జీ. రమేష్, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు టి. మహేష్, సయ్యద్ హుస్సేన్, నగర నాయకులు టి. భక్తసింగ్ రాజు, రాంబాబు,పాపని సుబ్బారావు, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 68వ 'బౌద్ధ ధమ్మ దీక్షా ఉత్సవం' విజయవంతం చేయాలి

### టిబిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్‌నాగ్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో ఈనెల 24న చేపట్టబోయే 68వ బౌద్ధ ధమ్మ దీక్షా ఉత్సవ కార్యక్రమానికి బుద్దిస్టులు, అంబేద్కరిస్టులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయవల్సిందిగా టిబిఎస్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ నాగ్ పిలుపునిచ్చారు. అనుయాయులతో దమ్మ దీక్ష తీసుకుని భారతదేశానికి బౌద్ధమే శరణ్యం అని మార్గం చూపారు, అదే స్ఫూర్తితో బాబా సాహెబ్ అంబేద్కర్ తానే స్వయంగా స్థాపించిన ద బుదిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (టిబిఎస్ఐ) ప్రకాశం జిల్లా శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు సంయుక్తంగా భారతదేశాన్ని ప్రబుద్ధ భారత్‌ను సాధించే దిశగా అడుగులు వేస్తూ నిర్వహిస్తున్నటువంటి 68వ బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవాన్ని ఈనెల 24వ తేదీన ఉదయం 9 గంటల నుండి ఒంగోలులోని అంబేద్కర్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయి వక్తలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బుద్ధిష్టులు, అంబేద్కర్ వాదులు వందలాదిగా పాల్గొంటారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి ప్రజానీకం ఈ కార్యక్రమానికి వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈ.మహేష్ నాగ్ పిలుపునిచ్చారు.



## రాష్ట్ర సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వీకి దామచర్ల అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్‌గా పొడపాటి తేజస్వీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. తేజస్వీకి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా పై స్థాయికి రావాలని దామచర్ల ఆకాంక్షించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## దళిత మహిళలు పదవులకు పనికిరారా?



కంభం, మేజర్‌న్యూస్: అంబేద్కర్ రాజ్యాంగం రాసి అందులో దళితులకు సమాన హక్కులు కల్పించి 74 ఏళ్లు అయినా ఇంకా వారిని హక్కులకు దూరం చేయాలి అనుకోవడం అది కూడా చదువుకున్న విద్యావంతులే కుల వివక్ష చూపించడం దారుణం అని కంభం మండల గ్రామ మహిళా సమాఖ్య సంఘం (విఒఎ) అధ్యక్షురాలు పెద్దిరెడ్డి శ్రీలక్ష్మి, కార్యదర్శి దొంతా కాశీ రత్నంలు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తమపై అసత్య ప్రచారాల గురించి శుక్రవారం కంభం పట్టణ ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల వెలుగు కార్యాల యంలో అవినీతి చేస్తున్నారని గ్రామ, మండల మహిళా సమాఖ్య ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని 'రిటైర్డ్ ఉపాధ్యాయుడైన ఇబ్రహీం' కొంతమంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారని కంభం మండల గ్రామ మహిళా సమాఖ్య (విఒఎ) తెలిపారు. దళిత మహిళలకు పదవి రావడంతో కులం తక్కువ వాళ్లకి ఆ పదవి ఎలా ఇస్తారని కడుపులో దళితుల మీద వివక్ష పెట్టుకుని పైఅధికారులకు అసత్య ఆరోపణలతో ఫిర్యాదులు చేస్తున్నారన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించిన ఆర్డీఓ



కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే అధునాతన సౌకర్యాలతో నిర్మించిన అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా 9వ తర గతి విద్యార్థులను సమావేశపరిచి వారి దగ్గర నుంచి పాఠశాలలో విషయాలను నిర్వహణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో కలియతిరిగి పాం'శాల సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వంటశాలకు వెళ్ళి అక్కడ విద్యార్థులకు వడ్డించటానికి తయారైన ఆహార పదార్థాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ పాఠశాల యందు సౌకర్యాలు ఎలా ఉన్నాయి విద్య బోధనలు తెలుసుకొని మా దృష్టికి వచ్చిన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవి మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రస్తుతాని కి ఇక్కడ పాఠశాలలో అంత బాగా ఉందని అన్నారు. అవకాశం ఉంటే మరొకసారి వచ్చి పరిశీలిస్తా అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక ఎమ్మార్వో రజిని కుమారి రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రావు, వీఆర్వో నాగరాజు పాల్గొన్నారు.





పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బి.ఎన్.విజయకుమార్, ఎం.ఎం.కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు, వేగేశన నరేంద్రవర్మలు శుక్రవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మాల ధరించిన స్వాముల సేవే ఆనందం

- గ్రామగ్రామాన కొనసాగుతున్న అయ్యప్ప దీక్ష
- మాలధారులకు ఉచిత అన్న ప్రసాదం
- దాతల సహకారంతో వందలాది మందికి సద్ది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్వామియే శరణం అయ్యప్ప.... అంటూ గ్రామ గ్రామానా అయ్యప్ప స్వామి భక్తులు 41 రోజుల మండల దీక్ష చేపడతారు. ఏటా దసరా రోజుల్లో మండల దీక్ష, తరవాత మకర జ్యోతి దర్శనం దీక్ష చేపడతారు. అన్ని దీక్షల కంటే ఎంతో కఠినమైన దీక్ష అయ్యప్ప దీక్ష. మాల ధరించిన మొదలు దీక్ష పూర్తయ్యే వరకు ఏకభక్తం(ఒక పూట భోజనం) మాత్రమే చేయాలి. ఇంట్లో అన్ని రోజులు నియమాలతో ఆహారం తయారు చేయడం కుదరదు. దీంతో చాలామంది భక్తులు బృందా లుగా ఏర్పడి స్వయంగా వండుకుంటారు. ఉద్యోగం, ఉపాధి కోసం వివిధ పనులు కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. అటువంటి స్వాములు సద్ది లేక ఆ పూట ఉపవాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి మాల ధరించిన స్వాముల కోసం గ్రామాలలో స్వాములు కమిటీగా ఏర్పడి ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహి స్తూ స్వాముల సేవ ఆనందకరం అంటున్నారు. చెరుకుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ వారి ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుండి యధావిధిగా అన్ని దీక్షపరులైన స్వాములందరకు అన్నదానం చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు సుమారు 300 మంది స్వాములకు చద్ది స్వీకరిస్తారు. ఈ చద్ది కార్యక్రమానికి ముగ్ధు లైన పలువురు దాతలు వివిధ రూపాలలో సహకరిస్తూ ఉంటారు.



**సేవ చేయటం గొప్పవరం**

41 రోజులు అయ్యప్ప దీక్షతో మనిషిలో భక్తి భావమే భ కలగటమే కాక, శారీరకంగా మానసికంగా మార్పుతో జీవితాన్ని ఉత్సాహంగా గడుపుతారు. స్వాములకు అన్నదాన కార్యక్రమం ద్వారా చేసి సేవా నాకు దొరకటం అదృష్టంగా భావిస్తున్నాను. అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం 15 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం జరపటం నా అదృష్టంగా భావిస్తున్నాం.

**తోడైనా దాతల సహకారం**

మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం చేస్తూ ఆనందం పొందే కమిటీ సభ్యులతో కు తోడుగా దాతలు సహకారం అందించటం చాలా సంతోషం. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు.

## 26న కార్మిక సంఘాల ధర్నాను జయప్రదం చేయండి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న ఒంగోలులో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ పీపుల్ జేఏసీ రైతు సంఘం నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండిం చే పంటకు సరైన మద్దతు ధరను ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు. వ్యవసాయ రైతు కూలీలకు ప్రభుత్వం నెలకు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలన్నారు. రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కే.నాంచార్లు, రైతు కూలి సంఘం నాయ కులు గద్దల బాలకోటయ్య, అంబే ద్కర్ పీపుల్ జేఏసి అధ్యక్షులు అంబటి కొండలరావు , మైనార్టీ నాయకులు సుల్తాన్, ఏఐటీయూసీ నాయకులు జాకీర్ పాల్గొన్నారు.

## కొత్త ఉపాధి పనులను గుర్తించాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: గ్రామంలోని అధికారులు 2025-26 సంవత్సరమునకు సంబంధించి కొత్త ఉపాధి పనులు గుర్తించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న 2025-26 సంవత్సరానికి సంబంధించి కొత్త ఉపాధి పనులను గుర్తించి గ్రామ సభ ద్వారా తీర్మానం చేసి పనులు జరిగించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో ఫారం పండ్లు రైతు వారి కుంటలను, పొలాలు చుట్టూ కందకాలను, గ్రామకంతం లేదా పోరంబోకు ల్యాండ్స్‌లో కొత్తగా చెరువులు తొవ్వుటకు గ్రామ అధికారులు పనులు గుర్తించాలని తెలిపారు. ఒంగోలు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.వెంకట స్వామి, ఏపీఓ సుభాషిణి, గ్రామ నాయకులు శ్రీకాంత్, సచివాలయ కార్యదర్శి సుబ్బాయ మ్మ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు సమయ పాలన పాటించి కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎంవిఎస్ పార్వతి అన్నారు. మండలంలోని టమటంవారిపల్లి అంగన్వాడి కేంద్రం నందు గురువాజిపేట, వగ్గంపల్లి సెక్టార్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు ఫేస్ యాప్ పడిన వారికి మాత్రమే టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలని, ప్రీ స్కూల్ పిల్లలకు సిలబస్ ప్రకారం ప్రీ ప్రైమరీ విద్య బోధించాలని, స్టాకు రిజిస్టర్‌ను ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని, పోషక పదార్థాలు వచ్చిన వెంటనే యాప్‌లో నమోదు చేయాలని ,బాల సంజీవిని, పోషణ ట్రాకర్ యాప్‌లో లబ్ధిదారులు సమానంగా ఉండాలని తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఏర్పరచిన బంగారు బాల్యం టాస్క్ ఫోర్స్ కమిటీలలో మీరు కన్వీన ర్లుగా ఉన్నారని, బాల్యవివాహాలు, పిల్లలపై వేధింపులు, లైంగిక దాడులు జరిగిన వెంటనే అధికారులకు తెలియ జేయాలని సూచించారు. నెలసరి నివేదికలను పరిశీలి ంచి పూర్తి చేయించి తీసుకోవడం జరిగింది. కార్యక్రమ ంలో సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు 46 మంది పాల్గొన్నారు.

# 26న ఒంగోలులో ర్యాలీ, సభను జయప్రదం చేయండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ విధానాలపై కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి విధానాల్లో మార్పు రాలేదని ఆయన అన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండల కేంద్రంలో కరపత్ర పంపిణీలో రైతులు, స్కీం వర్కర్లతో రాయల మాలకొం డయ్య వివరించి మాట్లాడుతూ ఎన్డీఏలు భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధానాలను బలపరుస్తున్నారని వారన్నారు. సర్వసంపదలు సృష్టించేది కార్మిక వర్గమని ,ప్రజలకు తిండి పెట్టేది రైతాంగమని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లుకు, పెట్టుబడిదారులకు అనుకూల ంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మికులకు నెలకు ఇవ్వవలసిన 26,000 కనీస వేతనం ఇవ్వలేదని, గత పది సంవత్సరముల నుంచి కనీస వేతనం ఏమాత్రం పెంచలే దని, కానీ ధరలు రెట్టింపుగా పెరిగాయని, సుప్రీంకోర్టు చెప్పిన స్కీం కార్మికులు అంగనవాడి, ఆశ ,మధ్యాహ్నం



భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించలేదన్నారు. నిరసనకు, భావ ప్రకటనలకు, స్వేచ్ఛ విభిన్న సంస్కృతు లకు, భాషలకు ప్రోత్సాహం, మత స్వేచ్ఛ, చట్టం ముందు అందరికీ సమానత్వం అమలు చేయాలని ఈనెల 26 మంగళవారం జరిగే ధర్నాకు రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున హాజరై ర్యాలీ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కరపత్ర పంపిణీలో భాగంగా రైతులు శివారెడ్డి, పిచ్చిరెడ్డి, రాగిపిండి యోగి రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలికి సన్మానం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణుమాధవ్ అధ్యక్ష తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరుగు దొడ్లను శుభ్రం చేస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికురాలు శివమ్మను సత్కరించారు .ఈ సందర్భంగా వేణు మాధవ్ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రత ద్వారా 80 శాతం వ్యాధులు నియంత్రించవచ్చని అన్నారు. చేతులు శుభ్రంగా లేకపోతే క్రిములు, బ్యాక్టీరియా, వైరస్‌లు మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్తాయని దీని కారణంగా తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. సబ్బుతో చేతులు కడుకున్నప్పుడు 7 రకాల సూత్రాలను



పాటించాలని , చేతులు కడిగే సమయంలో చేతి గోళ్ళు సందుల్లో ఎలాంటి మురికి లేకుండా ఉండేలా శు భ్రపరచుకోవాలని, ఆహారం తీసుకునే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కొని, ఆహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ఐ ప్రతినిధి వి భగవాన్ దాస్ పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్ కుమార్, ఎం వీర జ్యోతి, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విస్తృతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

కొండేపి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైనటువంటి కొండేపిలో గత మూడు రోజుల నుండి టిడిపి యువ నాయకులు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి దేపూరి మస్తాన్ ఆధ్వర్యంలో మస్తాన్ మెడికల్ షాపు వద్ద నిర్వహించడం జరుగుతున్నది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం శుక్రవారం నాటికి 120 మందికి పార్టీ సభ్యత్వం నమోదు 100 రూపాయలు రుసుముతో నమోదు చేయండి జరుగుతుందన్నారు. కొత్తగా సభ్యత్వం నమోదు చేసుకొనుటకు ఓటర్ ఐడి మొబైల్ నెంబర్‌తో రావాలన్నారు. గతంలో సభ్యత్వం తీసుకున్నవారు రెన్యువల్ చేసుకొనవచ్చు నన్నారు. సభ్యత్వం పొందిన వారు ప్రమాదం జరిగి



మరణించినట్లు అయితే ప్రమాద బీమా కింద తెలుగుదేశం పార్టీ ఐదులక్షల రూపాయలు అందించడం జరుగుతుం దన్నారు. పాక్షికంగా దెబ్బతిన్నావారికి యాభై వేలు అందిం చడం జరుగుతుందన్నారు. త్వరితగతిన మండలంలోని ప్రతి ఒక్కరు పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రైతు సేవ కేంద్రాల నుండి పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి జి మీరయ్య తెలిపారు. భట్టిప్రోలు మండలం లోని ఐలవరం గ్రామ పరిధిలో గల అద్దేపల్లి రైతు సేవా కేంద్రంలో శుక్రవారం జరిగిన ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకము 75 కేజీల బస్తా 1740 రూపాయలకు సాధారణ రకం 75 కేజీల బస్తా 1725 రూపాయలకు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం ధరలను నిర్ణయించిందన్నారు.కావున రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం 17 ఉండేటట్టుగా ఆరపెట్టుకొని నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండేలా చూడాలని తెలియ



జేశారు. రైతు ధాన్యం వేసిన దగ్గర నుండి 48 గంటల్లోపు నగదు రైతు ఖాతాలకు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల రెవెన్యూ అధికారి ఎం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రైతు పండించిన దాన్యం రైతు సేవా కేంద్రం ద్వారానే అమ్మాలనే నిబంధన లేదనీ కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర బయట నుండి లభిస్తే అమ్ముకో వచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు వీఆర్వో, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బెల్టుషాప్‌లపై విస్తృత దాడులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్:మండలంలోని పలు గ్రామాల్లో స్తానిక ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి బెల్ట్ షాపులపై విస్తృత దాడులు నిర్వహి ంచారు. మన్నేపల్లి గ్రామంలోని ఆవుల యోగేందర్ రెడ్డి చిల్లర కొట్టు వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్న ఆవుల యోగేందర్ రెడ్డి అతని వద్ద నుండి 7 మద్యం బాటిల్స్‌ను ఏఎస్ఐ జి.మోహన్ రావు, వారి సిబ్బంది సహాయంతో పట్టుకుని కేసు నమోదు చేశారు. అదే విధంగా తురకపాలెం గ్రామంలో దేశిరెడ్డి సుబ్బారెడ్డీ చిల్లర కొట్టు అక్రమంగా మద్యం అమ్ముతున్నదేశిరెడ్డి సుబ్బా రెడ్డి అతని వద్ద నుండి




8 మద్యం బాటిల్స్‌ను తాళ్ళూరు హెడ్ కానిస్టేబుల్ ఎమ్.రమేష్, వారి సిబ్బంది సహాయంతో పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## రోడ్డును పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డు నుండి ఎలికావారి పల్లి రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు, పంచాయతీరాజ్ డిఈ ఏఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యతమైన విలువలతో కూడిన రోడ్డు ను నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఎలికావారిపల్లి రోడ్డు చాలా రోజులుగా నిర్మాణం పూర్తి కాక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారని ఇకనుంచి ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు ప్రశాంతమైన రోడ్డు ప్రయాణించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి వెంకటసుబ్బ య్య, అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చర్యలు



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి సర్కిల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్ర మాలు జరగకుండా చూస్తామని కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ తెలియ జేశారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని కొండేపి, మర్రిపూడి, పొన్నలూరు మండ లాల పోలీస్ స్టేషన్ సిబ్బందితో స్థానిక పోలీస్ స్టేషన్‌లో డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి గ్రామానికి కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 24న వైద్య శిబిరాన్ని జయప్రదం చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌండ్లో 24వ తేదీ ఆదివారం కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముకునరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్, తెలుగుదేశం పార్టీ వారు నిర్వహిస్తున్న మెగా మోకాళ్ళ కీళ్ల మార్పిడి చికిత్స వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని హనుమం తునిపాడు మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి అన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశిబిరంకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు, రెండు సెల్ నంబర్లు తీసుకురావాలని తెలి యజేశారు. ఈ అవకాశాన్ని మండలం లోని అన్ని వర్గాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు.

# పంచాయతీ నిధులపై అధికారుల విచారణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అనధికారికంగా నిధులు దుర్వినియోగం చేసినట్లు ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందనలో అదేవిధంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో గ్రామస్థులు పిర్యాదు చేయగా డివిజనల్ పంచాయితీ అధికారి జి.శోభన్ బాబు, డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి శుక్రవారం కోవిలంపాడు సచివాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించగా అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శి జి.మహేష్ ఇటీవల బదిలీ అయిన తరువాత విధుల నుండి తప్పుకున్న తరువాత పంచాయతీ నిధులను డ్రాచేసినట్లు ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించి ఎజెండా,తీర్మానాలు రికార్డుల నిర్వాహణ సరిగ్గాలేనట్లు అన్నింటిమీద పూర్తిస్థాయిలో విచారణచేసి ఉన్నతాధికారులకు నివేదించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లాఅధికారులు జి.శోభన్ బాబు, కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సచివాలయం పరిధిలో జరుగుతున్న కుటుంబ సర్వేను ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా త్వరితగతిన పూర్తిచేయాలని ఇంతవరకు చేపట్టిన సర్వేవివరాలు శాతాన్ని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణంలో మార్పు




కొమరోలు, మేజర్‌న్యూస్: పచ్చదనం ద్వారానే పర్యావరణంలో మార్పులు సాధించగలుగుతామని ఎన్సిసి డే సెలబ్రేషన్ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ కె.విజయ్ తెలియజేశారు. ఈనెల 26న జరగనున్న ఎన్సిసి డే సెలబ్రేషన్ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులచే సాంఘిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ కే.సత్యనారాయణ ఆదేశాల మేరకు, శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎన్సిసి విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాంగణంలో అడవి తంగెడు, తురై, బిర్శనం, గానుగ మొక్కలను నాటి వాటి ప్రయోజనాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు అశ్విని కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు విశ్వరూపం, రహమత్, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా పిల్లల బరువును తప్పనిసరిగా తీయించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతినెల పిల్లలకు బరువును తప్పనిసరిగా తీయించాలని జరుగుమల్లి సెక్టార్ సూపర్వైజర్ విజయభారతి పేర్కొన్నారు. శుక్రవారం జరుగుమల్లి సెక్టార్ పరిధిలోని నందనవనం గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడి సెంటర్లో సాధారణ తనిఖీలో భాగంగా పాఠశాల సందర్శించారు. అయితే ప్రతి పాఠశాలలో పిల్లలను బరువును తీయించి కార్యక్రమం చేపట్టారు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు. కేంద్రాల్లో కార్యకర్తలు పిల్లల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి అన్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పాటించాలన్నారు. ప్రతి కార్యకర్త సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయాలకు సూచించారు. యూనిఫామ్ తప్పక ధరించి విధులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుభాషిణి, అంజలి పాల్గొన్నారు.

## పత్తి పంటకి గిట్టుబాటు ధర కల్పించాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం పార్టీ మండల రైతు సంఘం నాయకులు చిరుపల్లి అంజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని దొండపాడు, ఆరవల్లిపాడు, వెంకటాపురం గ్రామాల్లోని పత్తి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మార్కెట్లో ప్రస్తుతం క్వింట పత్తి 5000 నుండి 5500 ధర పలుకుతుందని ఈ దరకు అమ్మితే కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రావని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింట పత్తికి 8500 రూపాయలు కనీస మద్దతు ధర కల్పించి సీసీ కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పీరాపురంలో ప్రభుత్వ స్థలాల సర్వే



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పీరాపురం గ్రామంలో ప్రభుత్వ స్థలం ఆక్రమించినట్టు కొందరు పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించారు. దీంతో ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఎంఆర్ఓ ఫిర్యాదు చేయగా శుక్రవారం ఎమ్మార్వో బి.జనార్ధన్ సర్వేలతో కలిసి పోలీసుల బందోబస్తు సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ సర్వేలో ప్రభుత్వ స్థలం ఆక్రమించినచోట హద్దురాలు వేసినట్టు ఎమ్మార్వో జనార్ధన్ తెలిపారు. బాట కల్పించండి ఆ గ్రామ రైతులు ఆవేదన సర్వేనెంబర్ 374లో జడ్పీ రోడ్డు పక్కనే 10 అడుగుల వెడల్పు గ్రామకంఠం ఉందని ఆ గ్రామకంఠం సమీపంలోనే ముగ్గురు చెందిన పొగాకు బాణీలు ఉన్నాయని అయితే శుక్రవారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసుల జోక్యంతో ఎమ్మార్వో తన సిబ్బందితో సర్వే చేసి మూడు అడుగుల వెడల్పు నాలుగు అడుగుల లోతుతో తీయించారని దానివల్ల అటు పోయేమాటకు దారి లేకపోయిందని ఆ గ్రామానికి చెందిన రైతులు మారం రెడ్డి చిన్న కొండయ్య మారం రెడ్డి రమణమ్మ మారం నుండి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎమ్మార్వోను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి పిర్యాదు మేరకు ఇక్కడ రావడం జరిగింది అని ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి హద్దురాయలు వేసి అక్కడి వరకు కాలువలు తీయించామని ఎంఆర్ఓ సందర్భంగా తెలిపారు. ముందు జాగ్రత్త కోసం పోలీసులను ఆశ్రయించినట్లు ఎమ్మార్వో తెలిపారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంఇఓ కొండారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం మండలంలోని ఆర్.కె.పల్లి, రామాపురం, అగ్రహారం పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల రికార్డులు పరిశీలించారు. అనంతరం ఎంఇఓ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సమగ్రశిక్ష ద్వారా పాఠశాలలకు నిధులు మంజూరైనట్లు ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి ప్రణాళిక నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా టీచుటూల్, ఎఫ్ఎల్ఎన్, టీచర్ ప్రొఫీషియన్సీ, టిపిడి శిక్షణా కార్యక్రమాలను తరగతిగదిలో విద్యార్థులకు అందించాలని అన్నారు.విద్యార్థులందరికీ అపార్ నెంబర్లు రూపొందించే ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని విద్యార్థుల మార్కులను కంప్యూటరీకరణ చేయాలని విధులను భాద్యతగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజనం నాణ్యతను రుచిని ఎంఇఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి రూ.10 వేలు సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణంలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న తాటిచెర్ల పంచాయతీ గ్రామ నివాసి ఎస్సీ పాలెంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందినటువంటి పల్లాల రూతమ్మ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆరోగ్యం క్షీణించింది వైద్యులు పరీక్షలు చేసి ఆపరేషన్ చేయాలని చెప్పేసి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ప్రస్తుతం బాధితురాలు ఒంగోలు పట్టణంలోని ప్రకాశం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, వారి టీం సభ్యులు వైద్యశాలకు వెళ్లి బాధితురాలని పరామర్శించి మానవతా దృక్పథంతో నిరుపేద కుటుంబానికి చెందిన రూతమ్మ కుటుంబ సభ్యులకు అమ్మ ఫౌండేషన్ కుటుంబ సభ్యుల సహకారంతో రూ.10,000లు నగదును ఆర్థిక సాయం చేశారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందించింది చిన్న సహాయమే అయినప్పటికీ పేషెంట్‌కి ఎంతో కొంత ఆసుపత్రి ఖర్చులకు ఉపయోగపడతాయి అనే ఉద్దేశ్యంతో ఇవ్వడం జరిగింది. రూతమ్మ ఆరోగ్యం బాగుండాలని అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థకుటుంబ సభ్యులు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ పందనబోయిన భూపాల్, టీం సభ్యులు పల్లాల కిరణ్, పల్లాల విక్టర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సి నందు మండల విద్యాశాఖ అధికారి కే.వెంకటేశ్వర్ల అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ జరిగింది. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఈ ప్రాంతం వాసికి రావడం ఆనందంగా ఉందని, పిచ్చయ్య సేవలు అభినందనీయమని అన్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత అయిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య సేవలను ప్రశంసించి దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. పిచ్చయ్య మాట్లాడు తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా చీరాల పట్టణంలోని పేరాల ముత్యాల పేటలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద శుక్రవారం కార్తీక మాస పొంగళ్లను సమర్పించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చెట్టుకు ప్రత్యేక అలంకరణలు చేశారన్నారు. అలాగే శనివారం అమ్మవారి చెట్టు వద్ద లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి పుట్టిన రోజు పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు స్థానిక అమ్మ ఆశ్రమంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రావి అంకమ్మ చౌదరి, కొర్రపాటి ఖాజా రావు, చెరుకూరి నాగేశ్వర్రావు, దొడ్డామహేంద్ర, పెద్దలు రావుల బాపయ్య, పాల్గొన్నారు. పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వృద్ధులకు అన్నదానం జరిపించిన రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## చేపల చెరువు వేలం మళ్లీ వాయిదా



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు చేపల చెరువు వేలంపాట కొలిక్కి రావడం లేదు. గత వారం రోజుల క్రితం నిర్వహించిన వేలంపాట వాయిదా పడగా, రెండోసారి వాయిదా పడగా మూడవసారి నిర్వహించారు. చేపల చెరువు వేలంపాటకు ప్రభుత్వ నిర్ణయ ధర 14 లక్షల 80 వేల రూపాయలు ఉండడంతో పాటదారులు ఎవరు ముందుకు రాలేదు. మరోసారి చేపల చెరువు వేలం పాట వాయిదా పడింది. త్వరలో మరల పాట పెడతామని ఎంపీడీవో సుందర రామయ్య అధికారులు తెలిపారు. సర్పంచ్ మందా శ్యాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తికి చెందిన వైద్య విద్యార్థి బత్తుల నిత్యశ్రీ నీట్ ఎగ్జాంలో మెడికల్ సీట్ సంపాదించడంతో ఆ విద్యార్థిని ని, ఆమె తల్లిదండ్రులను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు అభినందించి 61వేల నాలుగు వందల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం చీమకుర్తి అంబేద్కర్ నగర్ లోని బత్తుల నిత్యశ్రీ నివాసానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు అయినటువంటి రిటైర్డ్ ఆడిట్ ఆఫీసర్ పారాబత్తిన గురవయ్య సందర్శించి నిత్యశ్రీని మరియు ఆమె తల్లిదండ్రులను అభినందించారు. నిత్యశ్రీ మరెన్నో ఉన్నత విద్యలు అభ్యసించాలని తమ ఆకాంక్షను తెలియజేశారు. చీమకుర్తి అంబేద్కర్ నగర్లోని నిత్యశ్రీ నివాస గృహానికి విచ్చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కు చెందిన రిటైర్ ఉద్యోగులు ఎద్దు విజయ్ కుమార్, రిటైర్ ఉపాధ్యాయులు బండ్ల డేవిడ్, ఉపాధ్యాయులు దాసరి హనుమంతరావు, బత్తుల అర్జున్ రావు లతో పాటు అంబేద్కర్ నగర్ లోని కొంతమంది పాల్గొన్నారు.

## జార్జి కళాశాలలో ఎన్‌సిసి దినోత్సవం



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి వింగ్ 186 కాయ్ ఆధ్యర్యంలో నవంబర్ 24 ఎన్సిసి దినోత్సవం సందర్భంగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల లేడీస్ హాస్టల్ ప్రాంగణంలో ఎన్సిసి క్యాడట్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తాన్యయ్య మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యము తగ్గించాలి అంటే మొక్కలు నాటాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకు ఎన్సిసి ఏఎన్ఓ కెప్టెన్ అనిల్ నేతృత్రం వహించారు. రెండు రోజులు కూడా ఎన్సిసి 34 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వించనున్నట్లు ఏఎన్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్సిసి క్యాడట్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేగడపల్లి పోలేరమ్మ గుడిలో చోరీ

### హుండీ పగులకొట్టి కానుకలు అపహరణ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రేగడిపల్లె పోలేరమ్మ ఆలయంలో గురువారం అర్థ రాత్రి చోరీ జరిగింది . గ్రామస్తుల కథనం మేరకు గత ఏడాది క్రితం నూతనంగా నిర్మించిన ఆలయం తో పాటు విగ్రహాలను ప్రతిష్టించినట్లు చెప్పారు. ప్రతిష్టోత్సవం నుంచి ఈనెల వరకు భక్తులు ఉండిలో కానుకల రూపం లో వేసిన నగదు సుమారు రు.80 వేలుకు పైగా ఉండవచ్చునని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీం ద్వారా చోరీ జరిగిన ప్రాంతాన్ని హుండీ నిశితంగా పరిశీలించారు.

## జువిగుంటలో బెల్టుషాప్‌పై దాడి

### వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎస్ఐ రమేష్‌బాబు

మర్రిపూడి, మేజర్‌న్యూస్: మండలంలోని జువ్విగుంటగ్రామంలో అక్రమంగా మద్యం గొలుసు దుకానం పై శుక్రవారం ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో దాడి నిర్వహించారు. ఒకరిని అదుపులోకి తీసుకుని 27 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.




## సిమెంట్ రహదారి పనులు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ఇటీవల శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిన అంతర్గత సిమెంట్ రహదారి నిర్మాణ పనులను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి, డియల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రహమత్ నగర్ కాలనీలో చేపడుతున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సిమెంట్ రహదారి పనులు నాణ్యతాయుతంగా త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామాలను మట్టిరహిత రహదారులుగా పూర్తిస్థాయిలో మార్చాలని ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్, మండల పరిషత్ అధికారులు, గుత్తేదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ అభియాన్‌పై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల తుమ్మల బైలు చెంచుగూడెంల నందు సర్పంచి భూమని వెంకటయ్య అధ్యక్షతన డి.టి.డబ్ల్యూ.ఓ జగన్నాధ రావు ఆదేశంతో షేక్ లాల్అహ్మద్ టెక్నికల్ అసిస్టెంట్ ఐటీడీఏ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వారి ఆధ్వర్యంలో దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ అభియాన్ కార్యక్రమంపై చెంచు ప్రజలకు గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా 17సంబంధిత మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 రకాల కార్యచరణాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గృహ విద్యుతీకరణ, జాతీయ ఆరోగ్య మిషన్, ఎఫ్ఆర్ఏ పట్టగలవారికి స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఆదివాసి అతిథి గృహాలు, ఆదివాసి గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణము, ఎఫ్ఆర్ఏ కేంద్రాలను నిర్మించటము, జాతీయ సికిల్ సెల్ మిషన్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున సింగ్, హెచ్ఎంలు యు.కనకయ్య, సుధాకర్, రవీంద్ర, వెలుగు సిసి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే సమస్యల పరిష్కారం కోసం ఫీల్డ్ పరిశీలన



పంగులూరు, మేజర్‌న్యూస్:మండలంలోని కోటపాడు, తూర్పు కొప్పెరపాడు, రేణింగవరం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఇచ్చిన అర్జీలా పరిష్కారం కోసం ఆయా గ్రామాలలో ప్రత్యేక టీముల ద్వారా ఫీల్డ్ లో పరిశీలిస్తున్నట్టు మండల తాహసిల్దార్ పోపూరి సింగారావు తెలిపారు. మండల కేంద్రం పంగులూరులోని తహసిల్దార్ కార్యాలయం లో విలేకర్ల సమావేశంలో తాసిల్దార్ మాట్లాడారు. రీ సర్వే వలన జరిగిన గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తాసిల్దార్ సింగారావు తెలిపారు. గ్రామసభలు జరిగిన గ్రామాల్లో అనేక సమస్యలు అర్జీల ద్వారా తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఉపతహసిల్దార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోల ద్వారా ఫీల్డ్ విజిట్ చేస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

## ఓటుపై అవగాహన ర్యాలీ

కొండేపి, మేజర్‌న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కొండేపి తాసిల్దార్ మురళి తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులతో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎలక్షన్ డీటీ డేవిడ్, ఎంఈఓలు సురేఖ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులతో అధిక దిగుబడులు

### – వ్యవసాయశాఖ జెడి శ్రీనివాసరావు –

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించే వీలు ఉంటుందని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం కొనకన మిట్ల మెయిన్ రోడ్ లో కోరమండల్ వారి కోరో కేర్ పురుగు మందులు, ఎరువుల సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల కొరత ఏర్పడటం కారణంగా యాంత్రికరణ అవసరమైందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఎప్పటికప్పుడు అందించుకోవాలి అన్నారు. డ్రోన్ ల ద్వారా రోజుకు 30ఎకరాల్లో పంట తెగులు నివారణకు పురుగు మందు పిచికారి చేసే అవకాశం కోరోకేర్ సెంటర్లో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. ప్రసన్న రంగ లక్ష్మి, కోరో కేర్ విజయవాడ జోనల్ మేనేజర్ మందడి సురేష్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ భాను ప్రకాష్, ఏరియా రిటైల్ ఆపరేషన్ మేనేజర్ దుర్గా నరేష్, నాయకులు ఎక్కంటి తిరుపతి రెడ్డి , పునుగోటి కొండారెడ్డి, పలువురు రైతులు, కోరో కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచి పొగాకు క్వాలిటీ పంటను పండించాలి

### పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాసరావు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మంచి క్వాలిటీ పొగాకు పంటను పండించాలని టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో పొగాకు పంటపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యకరమైన నారును ఎంపిక చేసుకోవాలని ట్రైలరు పెంచిన నారును వాడితే అధిక దిగుబడులు వచ్చు అని ఈ సందర్భంగా శిక్షణలో అవగాహన కనిపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు సెయింట్ ఆన్స్ కాలేజీ విద్యార్థినిలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల బిటెక్ విద్యార్థినిలు ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్.లక్ష్మణ రావులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ హరి కిషన్ మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటి, కాకినాడ తరపున ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనుటకు బిటెక్ చదువుతున్న విద్యార్థినులు వి.జయవేద, సిహెచ్. జ్యోత్స్న గాయత్రి, యం.బి.ఎ మొదటి సంవత్సరము చదువుతున్న డి.లావణ్య, అర్హత సాధించారని, వీరు నాగార్జున నగర్‌లో ఈనెల 26 నుండి 28 వరకు జరగనున్న సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్లో పాల్గొంటారన్నారు. విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలిచి కళాశాలకు క్రీడల్లో గుర్తింపు తెవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## బిందు, తుంపర్లు నీటి సాగు పథకాలపై సమీక్ష

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు రైతు సేవ కేంద్రం-3 నందు గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు సూక్ష్మ సేద్య పథకాలు, ప్రభుత్వ రాయితులపై ఉద్యానవన శాఖాధికారి బి.జ్యోతి, వ్యవసాయాధికారి బి.తిరుమల జ్యోతి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిందు, తుంపర్లు నీటి సాగు పథకాల వైపు రైతులను ప్రోత్సహించాలని, రిజిస్ట్రేషన్ల వేగవంతం చేయాలని, రబీ ఈ క్రాప్ మీద రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని తెలిపారు.



# డివిజన్ మండలస్థాయి అధికారులతో సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: ల్యాండ్ బ్యాంక్ కొరకు రెవెన్యూ అధికారులు ఖాళీ భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. 13 అంశాలపై అధికారులతో సమీక్షించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి కేటాయించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ప్రతి మండలంలో ప్రధాన కూడలిలో ఖాళీగా ఉండే భూమి గుర్తించాలన్నారు. ఎస్టీలకు ఆధార్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ఆధార్ వచ్చిన తర్వాత పలు పథకాలు వర్తింప చేయాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న 5,375 దరఖాస్తులను పరిశీలించాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలు డిసెంబర్ 8, 11, 14 వ తేదీలలో సమర్ధంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారుల నియామకం పూర్తయింది దన్నారు. ధాన్యం సేకరణ వారం రోజుల్లో అధికారులు ప్రారంభించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశం చారు. ప్రతి మండలంలో గ్రామ సభలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రైతుల ఆమోదంతోనే రైస్ మిల్లులను ట్యాగ్ చేయాలన్నారు. గోనె సంచులను సిద్ధం చేసుకోవాల న్నారు. మిల్లులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలు తీసుకోవాలన్నారు. తహసిల్దార్ కార్యాలయాలలో తేమ యంత్రాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఓపెన్ మార్కెట్లో ధాన్యాన్ని రైతులు అమ్ముకున్నప్పటికీ వివరాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. శాసనమండలి ఎన్నికలకు ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. తదుపరి పలు అంశాలపై ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి గృహానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఖచ్చితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా రూపొందించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈనెల తేదీ.19.11. 2024 నుండి తేదీ: 10.12. 2024 వరకు నిర్వహించుచున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తూ అధికారులచే జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా



రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి కళాశాల బిఇసి ఫైర్ సేఫ్టీ విధానం ఆదర్శంగా తీసుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ప్రతి కళాశాల బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలను ఫైర్ సేఫ్టీ విధానంలో ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు బాపట్ల అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వర్లు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ బాపట్ల ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ అంశము నందు అవగాహన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వై .వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ సిస్టం అత్యంత అద్భుతంగా అమర్చినారని కావున ప్రతి విద్యార్థి కళాశాలలో పొందుపరిచిన అగ్నిమాపక యంత్రాల వినియోగం గురించి తెలుసుకోవాలని తెలిపారు. కళాశాలలో ఉన్న వివిధ అగ్నిమాపక యంత్రాలను ఏ విధంగా ఉపయోగించాలి అని విద్యార్థులకు ప్రత్యక్షంగా వినియోగించి చూపించారు. అగ్ని ప్రమాదాలు వలన ఆస్తి నష్టం ప్రాణ నష్టం భారీగా జరుగుతుందని కావున విద్యార్థులు ఎలాంటి జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని వివరించారు. బాపట్ల ఫైర్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ మునాఫ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ, అగ్ని త్రిభుజం గురించి విద్యార్థులకు విపులంగా తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. డి నిరంజన్ బాబు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డా. కె రాజేంద్ర, వై.శృతి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కులతో మనల్ని మనం రక్షించుకోవాలి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: నేటి సమాజంలో మారుతున్న పరిస్థితులు దృష్ట్యా మహిళల, చిన్నారుల పై అనేక లైంగిక దాడులు జరగటం మనం నిత్యం సామాజిక మాధ్యమలలో చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ఇలాంటి దుశ్చర్యలు నుండి ఎవరికి వారు ఎలా రక్షించుకోవాలో అని ఛందోలు గ్రామంలోని నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ సూపర్ వైజర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థినులకు బాల్య వివాహాల గురించి, పోక్సో చట్టం గురించి, వ్యక్తి గత పరిశుభ్రత పై పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహల వల్ల జరిగే నష్టాలు గురించి ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ ప్రియ వివరించారు. బాల్యవివాహాలు అనుకోని పరిస్థితుల్లో తల్లిదండ్రులు వల్ల జరుగుతేతుంటే 1098 అనే హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలి అని సూచించారు.ఇలా చేస్తే సంబంధిత శాఖ వారు ఆ బాల్య వివాహం జరగకుండా ఆపటం జరుగుతుంది అన్నారు. లీగల్ అడ్వైజర్ మౌనిక మాట్లాడుతు విద్యార్థి దశలో చదువు ఎంతో ముఖ్యం అన్నారు. ఇతర అనవసర విషయాల పై దృష్టి పెట్టకుండా కేవలం చదువు పై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి అవకాశం ఉంటుంది అన్నారు. అంతే కాకుండ విద్యార్థి దశలో పౌష్టికాహారం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పౌష్టికాహారం ఏ సమయంలో ఎలా తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సుకన్య కుమారి, మహిళ పోలీస్ లు శివమ్మ,లక్ష్మీ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు అతహర్,విద్యార్థినులు పాల్గొన్నారు.

## విజేత ఎస్టీ కానిస్టేబుల్ నాగరాజును అభినందించిన డిఎస్పీ మొయిన్



చీరాల, మేజర్‌న్యూస్: మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో బంగారం పతకం సాధించిన టూ టౌన్ ఎస్టి కానిస్టేబుల్ నాగరాజును శుక్రవారం డిఎస్పి ఎం.డి.మొయిన్, సిఐ నాగ భూషణంలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని బంగారు పతకాలు అంతర్జాతీయ స్థాయిలో సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజేతలకు ఘన సన్మానం



చీరాల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ నెల 15 నుండి 17 వరకు జరిగిన పశ్చిమ బెంగాల్‌లోని న్యూ కోచ్ బీహార్ స్టేడియంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ నాగరాజును, ఈపురుపాలెం వీవర్స్ కాలనీకి చెందిన బేల్దారి కార్మికుడు అడిగోపుల సాంబశివరావును ఎన్ ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మాస్టర్ అథ్లెటిక్ విభాగంలో 100 మీటర్లు 200 మీటర్లు పరుగు పందెంలో వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ పులుగు ధనంజయ శ్రీనివాస్ రెడ్డిని కూడా సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని బంగారు పతకాలు అంతర్జాతీయ స్థాయిలో సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలు దాసు రామకృష్ణ, చింతా రమేష్, గొడవర్తి సుధాకర్ రావు, అమరా ఆంజనేయులు, గుర్రం బద్రీనాథ్, కాటమరాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో జనని చారిటబుల్ ట్రస్ట్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే ఈనెల 24న స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో మెగా మోకాళ్ళ కీళ్లు మార్పిడి చికిత్స వైద్య శిబిరం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యశిబిరంకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్,రేషన్ కార్డు జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫొటోలు, రెండు సెల్ నంబర్లు తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరములకు 08402-272727, 7095601555 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

## ఖాజీపాలెం గుడిలో రజని ప్రత్యేక పూజలు



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: ఖాజీ పాలెం నాంచారమ్మ తల్లి దేవస్థానం, సాయి బాబా గుడిలో బండ్రెడ్డి రజని దంపతులు ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం, కర్పూర హారతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రజని భక్తులకు మనిద్వీప వర్ణన పుస్తకాలు అందచేయటం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.

## 24న దివ్యాంగుల కార్తీక వన భోజనాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదిన ఒంగోలులోని సంతపేటలో దివ్యాంగుల కార్తీక వనభోజన కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఎన్ఎఫ్బి ప్రకాశం జిల్లా విభాగం వై.శివకృష్ణారెడ్డి, రాజకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, వరలక్ష్మి రెడ్డి, వెంకటేష్, ఏడుకొండలు, వేణుగోపాల్, శ్రీకాంత్, చక్రపాణి, జక్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11గంటలకు సంతపేటలోని ఐసిసి సోషల్‌యాక్ట్ దివ్యాంగుల వసతి గృహంలో కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు.

## రేపల్లె శారద ఐటిఐలో మెగా జాబ్‌మేళా



రేపల్లే మేజర్ న్యూస్: టెక్నికల్ విద్యార్థులకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా త్వరగా అందుతా యని శారద ఐటిఐ కళాశాల కరస్పాం డెంట్ బడుగు వెంకటనారాయణ అన్నారు శుక్రవారం కళాశాల యందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కస్పాండెంట్ బడుగు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ జాబ్ మేళా లో ఎన్.. ఎస్.. ఇన్స్ట్రుమెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.కొల్గేట్ పామొలివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొన్నాయి. ఐటిఐఎల ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, బిఎస్సి కంప్యూటర్స్ , మైక్రోబయాలజీ కోర్సుకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 4 గురు ఐటిఐ 4 డిగ్రీ అభ్యర్థులను ఎంపిక అయ్యారు.జాబ్ మేళా లో ఎంపిక కాబడిన వారికి నెలకు 14,500/-నుండి 16,400/- రూపాయల వరకు వేతనం వుంటుంది. కంపెనీ వారు ఇచ్చే ఇతర సౌకర్యాలు అదనంగా వుంటాయని తెలిపారు.ఈ జాబ్ మేళా లో కంపెనీ హెచ్ ఆర్ బి.వెంకటేష్, శార ద ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు జ్యోత్స్న, ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రసాద్ మండే తల్లి దండ్రులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం సన్నాహక సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో జనవరి 25వతేది విజయవాడలో జరిగే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే హైందవ శంఖారావం సన్నాహక సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి హిందు సోదరుడు ఐకమత్యంగా ఉండి హిందుత్వాన్ని అభివృద్ధి చేయాలని ప్రతిగ్రామంలో హిందూ కుటుంబాలకు అవగాహన కల్పించి హిందూ సంప్రదాయాలు హిందూ సంస్కృతిని వివరించి ఇతర మతస్థులు హిందూమతంపై చేస్తున్న ప్రచారాన్ని వ్యతిరేకించి హిందూ కుటుంబాలు ఐకమత్యంతో హిందూ మతాన్ని అభివృద్ధి చేయడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, చల్లా బాబు, కృష్ణయ్య, మనోజ్, తిరుమలశెట్టి శేఖర్, పత్తి రామ్మూర్తి, పలువురు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# నరకాన్ని తలపిస్తున్న రోడ్లు

## అద్వానంగా త్రిపుర సుందరిపురం రోడ్లు

దర్శి, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లుకు మోక్షం కలగటం లేదు. చినుకు పడితే చిత్తడిగా మారుతుంది.లేదంటే దుమ్ము, ధూళితో నిండి పోతుంది.అడుగుకు ఒక గుంత తటకాని తలపిస్తుంది. ఇది త్రిపుర సుందరి పురంలోని రోడ్లు పరిస్థితి. గ్రామంలోని అంత్రాగత రోడ్లు అద్వానంగా తయారు అయ్యాయి. ఆరోడ్లు మీద నడవంటేనే ప్రజలు భయపడుతున్నారు. దీనిని బట్టి రోడ్లు పరిస్థితి అర్ధం అవుతుంది. చిన్న పాటి వర్షనికే చిత్తడిగా మారి నడవటానికి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో ఇళ్లలోని నీరు రోడ్లు మీదకు వస్తుంది. వర్ష కాలంలో రోడ్లు పరిస్థితి మరి అద్వానంగా తయారు అవుతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు ఈ రోడ్లు మీద తిరగాలంటే నానా అవస్థలుపడుతున్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన లోని రోడ్లు పరిస్థితి మాత్రం మారటం లేదని గ్రామస్థులు అంటున్నారు. గ్రామంలోని ప్రతి అంత్రగత రోడ్లు చిన్నపాటి వర్షానికే తటాకంను తలపిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికయినా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ నరకప్రాయంగా ఉన్న రోడ్లు కు నిధులు కేటాయించి సిసి రోడ్లు వేయాలని, అదేవిదంగా సైడ్ డ్రైనేజీలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



## బైకు దొంగలకు జైలు శిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన దూదేకుల సిద్దయ్య, పువ్వాడి కోటేశ్వరరావుల మోటార్ సైకిళ్లు దొంగిలించబడ్డాయి. వారు ఇరువురు కనిగిరి పోలీస్ స్టేషన్‌లో మోటార్ సైకిళ్ళు దొంగతనం చేశారని ఫిర్యాదు చేశారు. కనిగిరి ఎస్ఐ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి, వినుకొండ పట్టణానికి చెందిన పసుమర్తి లక్ష్మీనారాయణలు మోటార్ సైకిళ్ళు దొంగిలించినట్లుగా గుర్తించారు. వారిపై కనిగిరి పోలీస్ స్టేషన్లో రెండు కేసు లు నమోదై ఉన్నాయి. చార్జి షీటు దాఖలు చేసి కోర్టులో హాజరుపరచగా విచారణ అనంతరం ఒక్కొక్కరికి ఒక్కొక్క కేసులో నాలుగు నెలలు జైలు శిక్ష ఒక్కొక్కరికి 100 రూపాయలు జరిమానా విధిస్తూ కనిగిరి జ్యుడీషి యల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర శుక్రవారం తీర్పునిచ్చారు.ఈ కేసులో స్వాధీనం పరచుకు న్న మోటార్ సైకిళ్లను వాహన యజమానులకు అందజే యాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు ఎస్ఐ కె.అంకమ్మ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తు పదార్థాలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కు గంజాయి, వివిధ రకాల డ్రగ్స్ గురించి తెలిపి వాటి వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. అంతేకాక జూద ము, బెట్టింగ్ యాప్, సోషల్ మీడియా వాటి వల్ల కలిగే నష్టాలు,తీసు కోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామపంచాయతీలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్లను హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్డు నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా మండలంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను వేయడం జరుగుతుందని నాణ్యతతో కూడిన పరిమాణాలతో రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీను, చీకటి వెంకటసుబ్బయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 24న కాపునాడు కార్తీక వనభోజన మహొత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 24వ తేది ఆదివారం కనిగిరి నియోజకవర్గ కాపునా డునేత డాక్టర్ ఆర్.రామయ్యనాయుడు అధ్వర్యంలో కాపుసంఘం కార్తీక వనభో జన మహొత్సవం జరుగు తుం దని నియోజకవర్గంలోని కాపుసోదరులు అం దరూ భారీగా తరలిరావాలని కాపు నాడు నాయకులు నిర్వాహకులు తెలిపారు.

## మైనర్ బాలికను మోసం చేసిన యువకుడు అరెస్ట్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలం యువకుడు జరుగుమల్లి మండలం గ్రామానికి చెందిన మైనర్ బాలికను మైనర్ బాలికను మాయమాటలు చెప్పి ప్రేమ పేరుతో మోసం చేసినట్టు మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ యువకుడిని శు క్రవార డి.ఎస్.పి సురేష్ బాబు ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి కందుకూరు కోర్టుకు హాజరు పరిచినట్లు జరుగుమల్లి హెడ్ కానిస్టేబుల్ రమణయ్య విలేకరులకు తెలిపారు.

## బంగారు బాల్యంలో అను సందీప్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బంగారు బాల్యం ప్రోగ్రాం మండల ప్రజా వైద్యశాల వారి ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దార్ల అను సందీప్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంగా ఉండాలని అలాగే శారీర పరిశుభ్రత ముఖ్యమని తెలియజేశారు. ఆటపాటలతో శరీరం వ్యాయామంతో ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నా రు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వెన్నా హనుమారెడ్డి దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: తాడేపల్లిలో మాజీ సి ఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నాహనుమారెడ్డి ,ఆయన సతీమణి తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిరా లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాల గురించి ఆయన వివరించారు.



## కోడి పందాలు ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కోడిపందాలు వేస్తూ పోలీసులకు నలుగురు వ్యక్తులు పట్టుబడిన సంఘటన మండలంలోని పామర్తి గ్రామంలో శుక్రవారం జరిగింది. నిజాంపట్నం ఎస్సై కే .తిరుపతిరావు తెలిపిన వివరాలు మరియు వారికి అందిన సమాచారం ప్రకారం మండలం లోని పామర్తి శివారులో ఉన్న మడ అడవులలో కోడి పందాలు ఆడుతుండగా వారిపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మరి యు వారి వద్దనున్న మూడు కోడి పుంజులు 4,800రూ నగదును స్వాధీన పంచుకున్నట్లు



ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా కోడి పదెములు, పేకాట లు, మరి యు బెట్టింగ్ లాంటివి అసంఘిక కార్యకర్తలు నిర్వహి ంచినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠినచర్యలు తీసుకోబడునని ఆయన హెచ్చరించారు.

## బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని బిరుదుల నరవ గ్రామం లో స్థానికుల సమాచారం మేరకు స్థానిక రూరల్ ఎస్సై అంకమరావు శుక్రవారం తన సిబ్బందితో కలిసి బిరుదుల నరవ గ్రామానికి వెళ్లి తనిఖీ నిర్వహించగా తనిఖీలు బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి వద్ద 30 క్వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు నమోదు చేసిన ఎస్ఐ అంకమ్మరావు. ఈ తనిఖీలు ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గతంలో బెల్ట్ షాపులు నిర్వహించిన వ్యక్తులకు కౌన్సిలింగ్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: అన్ని గ్రామ పంచాయతీలలో బెల్ట్ షాపులు నిర్వహించిన వ్యక్తులకు శుక్రవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు మార్కాపురం సిఐ సుబ్బారావు, రూరల్ ఎస్సై అంకమరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపినా, బెల్టు షాపులు నిర్వహించడం జరిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిక చేశారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి పట్టణంలో రహదారుల విస్తరణలో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రహదారుల ఆక్రమణకు గురైన కట్టడాలను తొలగించడంలో భాగంగా హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవ రావు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ అరికట్టాలంటే రోడ్డు అక్రమాలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణంలో రహదారుల అక్రమదారులు ప్రతి ఒక్కరు సహకరించి నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.